
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 02, జనవరి 2026 | 16 పేజీలు





## రోడ్డు భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

### రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త: జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా విస్తృత అవగాహన కల్పించాలనిఈ నెలలో నిర్వహించనున్న జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

2లో...





# ఆలయాలకు పోటెత్తిన... భక్తులు

2లో..

కొత్త సంవత్సరాన్ని శుభప్రదంగా మలచుకోవాలనే ఉద్దేశంతో పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు కూడా ఆలయాలను దర్శించారు. ఈ క్రమంలో యాదగిరిగుట్టలో రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ,జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు లు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలకు శాంతి, శ్రేయస్సు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. స్వర్ణ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బిజెపి సీనియర్ నేత రాజ్యసభ సభ్యులు కే లక్ష్మణ్ తో పాటు ఇతర ప్రముఖులు కుటుంబ సభ్యులతో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి

- కిటకిటలాడుతున్న ఆలయాలు
- కొత్త సంవత్సరంలో అంబరాన్నంటిన సంబురాలు
- యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్
- స్వర్ణ గిరిలో ప్రత్యేక పూజలు చేసిన ప్రముఖులు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త: కొత్త సంవత్సరాన్ని ఆధ్యాత్మికతతో స్వాగతించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో దేవాలయాలకు తరలివచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రముఖ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కొత్త ఏడాది తొలి రోజున స్వామివారి దర్శనం చేసుకుని శుభారంభం కావాలనే ఆకాంక్షతో భక్తులు కుటుంబ సమేతంగా ఆలయాల బాట పట్టారు. ఆలయ ప్రాంగణాలు భక్తిశ్రద్ధలు, జయజయధ్వానాలతో సందడిగా మారాయి.ప్రత్యేకించి శ్రీ యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంల్లో తెల్లవారుజామున నుంచే భక్తుల రద్దీ కనిపించింది. స్వామివారి దర్శనం కోసం దీర్ఘ క్యూలైన్లలో భక్తులు ఓర్పుతో నిలబడి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక అలంకరణలు, అభిషేకాలు, హోమాలు, విశేష పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

## యాదగిరిగుట్ట ఆలయ ఈవో వెంకట్రావు..

# ఆకస్మిక రాజీనామా

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం మరోసారి వార్తల్లో నిలిచింది. ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈవో) వెంకట్రావు తన పదవికి ఆకస్మికంగా రాజీనామా చేయడం ఆలయ వర్గాలు, అధికార యంత్రాం గం, రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. గురువారం మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల సమయంలో యాదగిరిగుట్టపై ఆలయ ఉద్యోగులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఈవో వెంకట్రావు, తాను ఈవో పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటిం చారు. ఆరోగ్య సమస్యల కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నానని స్పష్టం చేశారు. తన రాజీ నామా లేఖను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (సీఎస్)కు అందజేశానని కూడా ఆయన వెల్లడించారు.

రిటైర్మెంట్ అనంతరం కూడా కీలక బాధ్యత...

వెంకట్రావు గతంలో దేవాదాయ శాఖ కమిషనర్గా బాధ్యతలు నిర్వహించారు. రిటైర్మెంట్ అనంతరం కూడా ప్రభుత్వం ఆయన అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని

- ఆరోగ్య కారణాలంటూ వివరణ..
- కానీ తెర వెనుక లోతైన పరిపాలన సంక్షోభమా ..?
- ప్రభుత్వ పెద్దల వరకు వెళ్లిన వ్యవహారం
- రాష్ట్ర దేవదాయ శాఖలో కలకలం

2లో..





# అదిరిన న్యూ ఇయర్ సంబురాలు

2లో..

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) ప్రజలు పాత సంవత్సరానికి గుడ్ బై చెప్పి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. గురువారం ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు అంబరాన్ని అంటాయి. ఎక్కడ చూసినా నూతన సంవత్సర వేడుకల సంబరాలు కనిపించాయి. వీధులన్నీ రంగురంగుల ముగ్గులతో దర్శనమిచ్చాయి. ఎంతో ఆకర్షణీయంగా ముగ్గులు వేసి మహిళలు నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఉదయాన్నే స్నానాలను ఆచరించి కొత్త దుస్తులు ధరించి ఆలయాలను సందర్శించారు. ప్రత్యేక పూజలు చేపట్టారు.

- కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ
- ఆలయాల్లో ప్రత్యేక పూజల నిర్వహణ
- నూతన సంవత్సరంలో అంతా మంచి జరగాలని ఆకాంక్ష
- రంగురంగుల ముగ్గులతో నిండిన వీధులు
- శుభాకాంక్షలు తెలుపుకున్న ప్రజలు

# యాదగిరిగుట్ట ఆలయ ఈవో వెంకట్రావు ఆకస్మిక రాజీనామా

(మొదటి పేజీ తరువాయి..)

యాదగిరిగుట్ట ఆలయ ఈవోగా నియమిం చింది. వేలాది భక్తుల రద్దీ, కోట్ల రూపాయల ఆదాయం, భారీ అభివృద్ధి ప్రాజెక్టులతో కూడిన ఆలయ పరిపాలనను ఆయన పర్యవేక్షిస్తూ వచ్చారు.

**ఆరోగ్య కారణాలేనా?....**

ఈవో ఆరోగ్య కారణాలనే అధికారికంగా పేర్కొన్నప్పటికీ, రాజీనామా ఇంత ఆకస్మాత్తుగా రావడం పలు అనుమానాలకు తావిస్తోంది. ముఖ్యంగాఆలయ అభివృద్ధి పనుల అమలుపరి పాలనలో తీసుకున్న కీలక నిర్ణయాలుసిబ్బంది నియామకాలు, బదిలీలపై చర్చలుఆలయ ఆదాయం, టెండర్లు, కాంట్రాక్టుల వ్యవహారం దేవాదాయ శాఖ, ప్రభుత్వ స్థాయిలో మారు తున్న విధానాలుఈ అంశాల నేపథ్యంలో అంత ర్గత ఒత్తిళ్లు ఉన్నాయా? అన్న ప్రశ్నలు వినిపి స్తున్నాయి. అయితే, ఈ విషయాలపై ఇప్పటి వరకు అధికారికంగా ఎలాంటి స్పష్టత వెలువడలేదు. ఆలయ ఉద్యోగుల్లో అనిశ్చితి.. ఈవో రాజీనామా ప్రకటన అనంతరం ఆలయ ఉద్యోగుల్లో అనిశ్చితి నెలకొంది.కొత్త ఈవో నియామకం ఎప్పుడు?అప్పటి వరకు పరిపాలన ఎవరి చేతుల్లో ఉంటుంది?అన్న అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.

**ప్రభుత్వ నిర్ణయమే కీలకం...**

ఇప్పటికే సీఎస్‌కు రాజీనామా లేఖ అందిన నేపథ్యంలోప్రభుత్వం రాజీనామాను ఆమోదిస్తుందా?తాత్కాలిక ఈవో నియామకం చేపడుతుందా? లేక వెంకట్రావునే కొనసాగిం చమని కోరుతుందా?అనే అంశాలపై ప్రభుత్వ నిర్ణయం అత్యంత కీలకంగా మారింది. ఇది ఇలా ఉంటే యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో చోటుచేసుకున్న ఈవో వెంకట్రావు రాజీనామా వ్యవహారం కొత్త మలుపులు తిరుగుతోంది. బయటకు చెప్పిన కారణం ఆరోగ్య సమస్యలైనా, లోపల నడిచిన పరిణామాలు మరింత తీవ్రంగా ఉన్నాయన్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. సీఎస్‌కు ముందే సమాచారం?..సమాచారం ప్రకారం, వెంకట్రావు రాజీనామా నిర్ణయం తీసుకునే ముందు నుంచే దేవాదాయ శాఖ ఉన్నతాధికారులతోప్రభుత్వ పెద్దలతోసీఎస్ కార్యాలయంతోఅనధికారికంగా పలు దఫాలు సంప్రదింపులు జరిగినట్లు తెలుస్తోంది. అంటే ఇది ఒక్కరోజులో తీసుకున్న నిర్ణయం కాదని, కొన్ని వారాలుగా కొనసాగిన అసంతృప్తికి ఫలితమేనన్న వాదనలు బలపడుతున్నాయి.

**అభివృద్ధి పనులే అసలు పాయింట్?..**

యాదగిరిగుట్ట ఆలయ పరిధిలో కొనసాగుతున్నరోడ్లుభక్తుల వసతి గృహాలుప్రసాద విభాగంపార్కింగ్, రవాణా వ్యవస్థవంటి అభివృద్ధి పనులపై ఫైళ్లు ముందుకు కదలకపోవడం,కొన్ని కీలక నిర్ణయాలపై పైనుంచి వచ్చిన సూచనలతో ఈవో అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం.కొన్ని సందర్భాల్లో అధికార పరిధి లేకుండా బాధ్యతలు ఎలా?" అన్న ప్రశ్నను ఆయన అధికారిక సమావేశాల్లో లేవనెత్తినట్లు తెలుస్తోంది.సిబ్బంది వ్యవహారాలపై వివాదాలు..ఇటీవలి కాలంలోకాంట్రాక్ట్ సిబ్బంది నియామకాలుభద్రతా సిబ్బంది బాధ్యతలుఆలయ ఉద్యోగుల విధుల మార్పులువిషయాల్లో అంతర్గత అసమ్మతి ఏర్పడింది. ఈ అంశాల్లో ఈవో తీసుకున్న నిర్ణయాలకు కొంతమంది వ్యతిరేకంగా ఫిర్యాదులు చేసినట్లు సమాచారం. అవి ఉన్నతస్థాయికి చేరడంతో, ఈవోపై మానసిక ఒత్తిడి పెరిగిందన్న వాదనలు వినిపిస్తున్నాయి.

**ట్రస్ట్ బోర్డు నీడలో ఈవో పదవి?...**

యాదగిరిగుట్టకు త్వరలో ప్రత్యేక ట్రస్ట్ బోర్డు ఏర్పాటు జరగనున్న నేపథ్యంలో,ఈవో పాత్ర పరిమితం అవుతుందనికీలక నిర్ణయాలు ట్రస్ట్ చేతుల్లోకి వెళ్తాయని ఈ పరిణామాలు ముందే తెలిసిన వెంకట్రావు బాధ్యత ఉంది కానీ అధికారాలు లేవన్న భావనతోనేగౌరవప్రదంగా తప్పుకోవడమే సరైందని నిర్ణయించుకున్నారని అధికార వర్గాల అంచనా.తనపై వచ్చే ఆరోపణలకు ముందస్తు రక్షణగాలేదా ఉద్యోగుల్లో గందరగోళం రాకుండాతన వైపు నిజం చెప్పే ప్రయత్నంగాచేసిన చర్యగా విశ్లేషిస్తున్నారు. ప్రస్తుతం బాల్ పూర్తిగా ప్రభుత్వ కోర్టులో ఉంది.రాజీనామాను వెంటనే ఆమోదిస్తుందా?. లేక కొనసాగించమని కోరుతుందా?తాత్కాలిక ఈవో నియమించి కొత్త ట్రస్ట్ బోర్డు వరకు వేచిచూస్తుందా?అన్నది ఆసక్తికరంగా మారింది.ఈవో రాజీనామాతోఆలయ పరిపాలన, అభివృద్ధి పనులుభక్తుల సౌకర్యాలుఅన్నింటిపైనా నిశ్శబ్ద ఉత్కంఠ నెలకొంది. అధికారిక ప్రకటన వచ్చే వరకు, ఈ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగానే కొనసాగనుంది.

**హాట్ టాపిక్‌గా యాదగిరిగుట్ట..**

రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిష్ఠాత్మక పుణ్యక్షేత్రంగా ఉన్న యాదగిరిగుట్టలో చోటుచేసుకున్న ఈ పరిణామం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. అధికారిక ప్రకటన వెలువడే వరకు రాజీనామా వెనుక అసలు కారణాలపై ఉత్కంఠ కొనసాగనుంది. ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన వెలువడితేనే ఈ వ్యవహారంపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశముంది.

# దేవాలయాలకు పోటెత్తిన భక్తులు

(మొదటి పేజీ తరువాయి..)

వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. క్యూలైన్‌ల సక్రమ నిర్వహణ, ప్రసాద పంపిణీ, తాగునీరు, వైద్య సౌకర్యాలు, భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేశారు. పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదు.మొత్తంగా కొత్త ఏడాది వేడుకలు భక్తి, ఉత్సాహం, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా కొనసాగాయి. యాదగిరిగుట్ట, స్వర్ణగిరి ఆలయాలు భక్తుల జయజయధ్వానాలతో మార్మోగాయి.

# అదిరిన న్యూ ఇయర్ సంబరాలు

(మొదటి పేజీ తరువాయి..)

నూతన సంవత్సరంలో అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు. చేపట్టిన పనులు నిర్విఘ్నంగా పూర్తి కావాలని భగవంతుని ప్రార్థించారు. కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రతి ఒక్కరూ కేకులు కట్ చేయడంతో బేకరీలన్నీ రద్దీగా మారాయి. కేకుల ధరలు కూడా పెంచారు. కిలో కేకు 300 నుంచి 350 రూపాయల వరకు ధర పలికింది. అయినప్పటికీ ప్రజలు వెనకాడకుండా కేకులు కొనుగోలు చేసుకుని కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. విద్యాసంస్థల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా ఈ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పలు దేవాలయాలు భక్తులతో పోటెత్తాయి. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పలు దేవాలయాలు, మఠంపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చారు. సూర్యాపేట సమీపంలో పిల్లలమర్రి దేవాలయానికి కూడా నూతన సంవత్సరం సందర్భంగా భక్తులు పరమేశ్వరుడు దర్శనం చేసుకున్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని వివిధ దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేపట్టారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని కూడా పెద్ద ఎత్తున భక్తులు సందర్శించారు. నూతన సంవత్సరం సందర్భంగా శుభాలు కలగాలని మంచి జరగాలని భగవంతుని ప్రార్థించారు. సూర్యాపేట జిల్లాలోని 486 గ్రామాలు 23 మండలాలలో, నల్లగొండ జిల్లాలోని 869 గ్రామాలు 33 మండలాలలో, యాదాద్రి భువనగిరి జిల్లాలోని 427 గ్రామాలు 17 మండలాలలో నూతన సంవత్సర వేడుకలు అది రాయి. బేకరీ షాపులతోపాటు పలు కిరాణా షాపులు, దుస్తుల దుకాణాలు కొనుగోలుదారులతో రద్దీగా కనిపించాయి. వీధులతోపాటు రహదారులు కూడా రద్దీగా మారాయి. వాహనాల రాకపోకలు పెరిగింది. గత సంవత్సరం మాదిరిగానే నూతన సంవత్సరంలో కూడా ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు కృషి చేస్తామని జిల్లా స్థాయి అధికారులు పేర్కొన్నారు. పథకాల అమల్లో పారదర్శకత పాటించడంతోపాటు అర్హులందరికీ అందేలా కృషి చేస్తామన్నారు. అభివృద్ధిలో అధికారులంతా భాగస్వామ్యం కానున్నారు. 2025 డిసెంబర్ 22న నూతన గ్రామపంచాయతీ పాలకవర్గాలు ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో కొత్త సంవత్సరంలో అభివృద్ధిపై దృష్టి సారించి గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతామని నూతన సర్పంచులు అంటున్నారు. నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని వారు మాట్లాడారు. గ్రామపంచాయతీలలో కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన అనంతరం అభివృద్ధిలో అందరినీ భాగస్వామ్యం చేసి గ్రామాలను అభివృద్ధిలో అగ్రభాగాన నిలుపుతామని హామీ ఇచ్చారు. ప్రగతిలో ఉన్న అభివృద్ధి పనులన్నీ యుద్ధ ప్రాతిపదికపై పూర్తి జరిగేలా కృషి చేస్తామని నూతన సంవత్సరం సందర్భంగా పేర్కొన్నారు. గ్రామస్థాయిలో సర్పంచులు రావడంతో అధికారులు కూడా వారిని అభివృద్ధిలో భాగస్వామ్యం చేసి పనులు వేగవంతం అయ్యేలా చూసే అవకాశం కలిగింది. నూతన సంవత్సరం సందర్భంగా గ్రామపంచాయతీలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆకర్షణీయంగా తీర్చిదిద్ది నూతన సంవత్సర సంబరాలు జరుపుకున్నారు. నూతన సంవత్సరంలో పోలీస్ శాఖ కూడా సేవలను మరింత విస్తృత పరిచి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కృషి చేస్తామని పోలీస్ శాఖ అధికారులు పేర్కొన్నారు. వివిధ పోలీస్ స్టేషన్లలో, జిల్లా కేంద్రాల్లోని ఎస్పీ కార్యాలయాల్లో కూడా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించిన అనంతరం పోలీసు ఉన్నతాధికారులు మాట్లాడారు. గంజాయి నిర్మూలనతోపాటు రోడ్డు ప్రమాదాల నివారణ సైబర్ నేరాల నిరోధము తదితర అంశాలలో పకడ్బందీగా వ్యవహరిస్తామని పోలీస్ శాఖ అధికారులు అంటున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు చట్టాలపై అవగాహన కూడా కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వము కూడా నూతన సంవత్సరంలో ప్రస్తుతం అమలు చేస్తున్న పథకాలతో పాటు మరికొన్ని కొత్త పథకాలు ప్రవేశపెట్టే ఆలోచనలో ఉంది. వాటిని కూడా అధికారులు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసేందుకు అడుగులు వేస్తున్నారు. నేటి సమాజంలో విద్య, వైద్య రంగాలు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకోవడంతో వాటికి ప్రభుత్వము అధిక ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో జిల్లాల స్థాయిలో కూడా నూతన సమర్థవంతంగా అమలు చేసేందుకు కృషి చేస్తామని అధికారులు నూతన సంవత్సర సందర్భంగా అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అధికారులు, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# రోడ్డు భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

(మొదటి పేజీ తరువాయి..)

పిలుపునిచ్చారు. గురువారం యాద గిరిగుట్టలో జాతీయ రహదారి భద్రత మాసోత్స వాల సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణపై రూపొందించిన పోస్టర్‌ను ప్రభుత్వం విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్‌తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు.ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ, గురువారం నుంచి జనవరి 31 వరకు రోడ్ సేఫ్టీ మాసోత్సవాలుగా వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలి పారు. రోడ్డు ప్రమాదాలను నివారిం చేందుకు ప్రజల్లో ట్రాఫిక్ నిబం ధనలపై విస్తృత అవగాహన కల్పిం చడం అత్యవ సరమని అన్నారు.కొత్త వాహనాలను రిజిస్ట్రే షన్ చేసుకునే ప్రతి ఒక్కరికీ, అలాగే డ్రైవింగ్ లైసెన్స్ పొందే వారందరికీ రోడ్డు భద్రత నిబంధనలను తప్పనిసరిగా తెలియజేయాలని అధికారులకు సూచించారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై ప్రత్యేకంగా ప్రచారం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ వాణి, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, ఆర్టీఏ నర్సింహా, జిల్లా రవాణా శాఖ అధికారి సాయి కృష్ణా, తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కొలువుదీరిన కొత్త సర్పంచులు

**కొత్త ఉత్సవంలో పాలకవర్గం**

**చెక్ పవర్ ఆలస్యం**

**జాయింట్ చెక్ పవర్ ఉపసర్పంచ్ ల దేనని స్పష్టం చేసిన ప్రభుత్వం**

**ఆశలన్నీ పెండింగ్ నిధుల విడుదల పైననే**

**కూర్చోవడానికి కుర్చీలు లేని గ్రామ పంచాయతీలు**

**మరోచోట అప్పులు చేసి గౌరవం నిలుపుకుంటున్న నయా సర్పంచులు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

గ్రామ పంచాయతీల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు కొలువుదీరినా, వాస్తవ పాలన మాత్రం ముందుకు కదలడం లేదు. ప్రమాణ స్వీకారాల ఉత్సవాలు, పూలమాలలు, అభినం దనల మధ్య గ్రామ పాలకవర్గాలు బాధ్యతలు చేపట్టినా, అధికా రాలు చేతికిరాకుండానే నెలలు గడుస్తున్నాయి. ముఖ్యంగా చెక్ పవర్ ఆలస్యం గ్రామ పాలనకు ప్రధాన అడ్డంకిగా మారింది.

**జాయింట్ చెక్ పవర్‌పై స్పష్టత ఉన్నా అమలెక్కా?..**

ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో సర్పంచ్,ఉపసర్పంచ్‌లకు జాయింట్ చెక్ పవర్ ఉంటుందని స్పష్టంగా పేర్కొంది. అయినా క్షేత్రస్థాయిలో బ్యాంకులు, అధికారులు అదనపు అనుమతులు, పాత రికార్డులు అంటూ కాలయాపన చేస్తున్నారని సర్పంచులు ఆరోపిస్తున్నారు. కొన్ని మండలాల్లో ఇంకా సంతకాల నమోదు పూర్తి కాలేదని, మరికొన్ని చోట్ల "పై నుంచి మార్గదర్శకాలు రావాలి"అంటూ పనులు నిలిచిపోయినట్లు సమాచారం.

**పెండింగ్ బిల్లుల భారం ..**

గత పాలకవర్గం కాలంలో చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులు పెద్ద ఎత్తున పెండింగ్‌లో ఉన్నాయి.పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు వీధిదీపాల నిర్వహణ ఖర్చులుతాగునీటి మోటార్ల విద్యుత్ బిల్లులు,కాంట్రాక్టర్ల చెల్లింపులువీటన్నింటికీ నిధులు విడుదల కాకపోవడంతో గ్రామాల్లో కనీస పనులూ ఆగిపో యా యి. డబ్బులు లేక చెక్కులు రాయలేని పరిస్థితిలో ప్రజలకు ఎలా సమాధానం చెప్పాలి?"అనినూతన సర్పంచులు ప్రశ్నిస్తున్నారు.

**కార్యాలయాల్లో మౌలిక వసతుల లేమి...**

చాలా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో కూర్చోవడానికి




కుర్చీలు కూడా లేని పరిస్థితి నెలకొంది. టేబుళ్లు, ఫ్యాన్లు, అల్మారాలు, రికార్డుల భద్రత వంటి కనీస సదుపాయాలే కొరవడినట్లు తెలుస్తోంది. ప్రజల సమస్యలు వినేందుకు వచ్చే పాలకవర్గ సభ్యులు నేలపై కూర్చునే దృశ్యాలు కూడా కనిపిస్తున్నాయి.

**గౌరవం నిలుపుకోవడానికే పోరాటం...**

గ్రామంలో పాలకవర్గం ప్రతిష్ఠ దెబ్బతినకూడదనే ఉద్దేశంతో కొందరు నూతన సర్పంచులు వ్యక్తిగతంగా అప్పులు తీసుకొని చెత్త తొలగింపు, చిన్న మరమ్మతులు, అత్యవసర పనులు చేయిస్తున్నారని సమాచారం."ఇది తాత్కాలిక పరిష్కారమే, ఇలా ఎంతకాలం భారం మోయగలం?" అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో 1782 గ్రామపంచాయతీలకు గాను 1779 గ్రామపంచాయతీల్లో ఇటీవల ఎన్నికలు జరిగాయి .యాదాద్రి భువనగిరి జిల్లాలో 427, సూర్యాపేట జిల్లాలో 486, నల్గొండ జిల్లాలో 866 గ్రామపంచాయతీలో ఎన్నికలు జరిగి నూతన పాలకవర్గాలు కొలువుదిరాయి.

**ప్రజల్లో అసంతృప్తి...**

కొత్త సర్పంచులు వచ్చారు కానీ మార్పు లేదన్న అభిప్రాయం గ్రామాల్లో మొదలైంది. అధికారాలు చేతికిరాకుండా పాలన జరగడం వల్లే అభివృద్ధి కనిపించడం లేదని గ్రామ పెద్దలు భావిస్తున్నారు. దీనివల్ల పాలకవర్గాలపై ప్రజల్లో నమ్మకం తగ్గే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. గ్రామ పాలన సజావుగా సాగాలంటే జాయింట్ చెక్ పవర్‌ను తక్షణమే అమలు చేయాలి,పెండింగ్ నిధుల విడుదలకు ప్రత్యేక ఉత్తర్వులు ఇవ్వాలని,బ్యాంకులు, అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసిగ్రామ పంచాయతీ కార్యాలయాలకు కనీస మౌలిక వసతులు కల్పించాలిలేనిపక్షంలో నూతన పాలకవర్గాలు పేరుకే పరిమితమై, గ్రామీణ అభివృద్ధి కాగితాలకే పరిమితమయ్యే ప్రమాదం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి, ఉత్సవాలతో మొదలైన నూతన పాలనకు అధికారాలే బ్రేకులు వేసినట్లయ్యింది. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని సమస్యలకు పరిష్కారం చూపాల్సిన అవసరం అత్యవసరంగా కనిపిస్తోంది.

# ఆనందోత్సహాలతో నూతన సంవత్సర వేడుకలు...

**కోదాడ, జనవరి 1 ప్రభాతవార్త:**

ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు గురువారం ఆనందోత్సహాలతో జరుపుకున్నారు. బుధవారం అర్ధరాత్రి 12 గంటలు సమయం అనంతరం యువత కేకులు కట్ చేస్తూ కేరింతలతో నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఫోన్ల ద్వారా, ప్రత్యక్షంగాను ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మద్యం షాపులు, స్వీట్ షాపులు, కేకుల విక్రయం అంచనాలకు మించి జరిగినట్టు తెలుస్తుంది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డి.ఎస్.పి శ్రీనివాసరెడ్డి, పట్టణ సీఐ శివ శంకర్ తోపాటు మండలాల్లో ఎస్సైలు నాలుగు రోజుల ముందే



సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచార నిర్వహించారు. ఎక్కడికక్కడ బారికేళ్ళు ఏర్పాటుచేసి ట్రాఫిక్ నియంత్రణ చేశారు. పట్టణ ప్రజలతో పాటు నియోజకవర్గంలోని మండల కేంద్రాలలో పోలీసులు పకడ్బందీ చర్యలు తీసుకోవడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. ఇక మహిళలు తమ ఇళ్ళ ముంగిట రంగవల్లులు తీర్చిదిద్దారు. కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు కార్యాలయం ఎదుట సీనియర్ సివిల్ జడ్జి కే సురేష్, జూనియర్ సివిల్ జడ్జి ఉమర్ కేక్ కట్ చేసి న్యాయవాదులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సిహెచ్ సత్యనారాయణ, అధ్యక్ష కార్యదర్శులు, ఉపాధ్యక్షులు చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, రామిశెట్టి రామకృష్ణ, ఉయ్యాల నరసయ్య, న్యాయవాదులు నాగు బండి కృష్ణమూర్తి, పాలేటి నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, కరీం, వెంకటాచలం, మేకల వెంకటరావు, నాగార్జున రావు, శరత్ బాబు, రామిరెడ్డి, కే ఎల్ ఎం ప్రసాద్, రంగారావు, అడిషనల్ పి.పి సిలువేరు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. కాగా ఫోటోగ్రాఫర్ల ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## బొజ్జగూడెం తండా గ్రామ సర్పంచ్ కు సన్మానం



**.. అనంతగిరి జనవరి 01 :ప్రభాత వార్త:**

మండలంలోని బొజ్జగూడెం తండా గ్రామ సర్పంచ్ గుగులోతు నీలాబాయి శ్రీనివాస్కు హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గురువారం నూతన సంవత్సరం పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ కు పూలమాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శ్రీనివాస్ హమాలి యూనియన్ నాయకుడిగా అనేక సమస్యలపై పోరాడారని వారు గుర్తు చేశారు. సర్పంచ్ గా నీలాబాయి శ్రీనివాస్ సార్ ఆధ్వర్యంలో గ్రామం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హామీలి యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రామలింగేశ్వరుని సన్నిధిలో ప్రత్యేక పూజలు



నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 01 నూతన సంవత్సరం సందర్భంగా నార్కట్పల్లి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు తెలంగాణ శ్రీశైలం గా విరాజిల్లుతున్న చెరువుగట్టు శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి సన్నిధిలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన సంవత్సరంలో గ్రామ ప్రజలంతా సుఖశాంతులతో ఉండే విధంగా దీవించాలని కోరుకున్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించి గ్రామ అభివృద్ధికి తోడ్పడే శక్తి సామర్థ్యాలు తమకు ప్రసాదించాలని ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి శేష వస్త్రాలు తీర్థప్రసాదాలతో వారిని ఆశీర్వదించారు. నూతన సంవత్సరం సందర్భంగా గ్రామంలోని పలు దేవాలయాలు, చర్చిలలో కూడా ప్రత్యేక ప్రార్థనలు, పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాలలో మట్టిపల్లి శ్రీనివాస్, బకరం జనార్ధన్, చందు, వెంకన్న పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి,ఇద్దరికి గాయాలు

**చింతపల్లి, 1జనవరి, ప్రభాతవార్త:**



నూతన సంవత్సరంలోకి అడుగుపెడు తున్న సమయంలోనే ఆ కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది. నూతన సంవత్సర వేడుకలను ఆనందంగా జరుపుకొని ఆల్టో కారులో ఇంటికి వెళుతుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. దీంతో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రి తరలించగా చికిత్స పొందుతూ వ్యక్తి మరణించాడు. వివరాల్లోకి వెళితే... చింతపల్లి మండల కేంద్రానికి చెందిన సాధిక్, అర్జున్, మాచర్ల కొత్తఫుల్లరెడ్డి గూడెం గ్రామానికి చెందిన మహేష్ స్నేహితులుగా మెలిగేవారు. ముగ్గురు స్నేహితులు కలిసి గురువారం రాత్రి న్యూ ఇయర్ వేడులకు జరుపుకున్నారు. అనంతరం ఆల్టో కార్‌లో ఇంటికి బయలుదేరిన క్రమంలో కారు అదుపుతప్పి రోడ్డుపక్కనున్న ఓ చెట్టుకు ఢీకొట్టింది. దీంతో ముగ్గురుకి తీవ్ర గాయలు కావడంతో వారిని ఆసుపత్రికి తరలించారు. సాదిక్ అనే వ్యక్తి చికిత్స పొందుతూ హైదరాబాద్ యశోద హాస్పిటల్ లో గురువారం మృతి చెందాడు. మృతునికి భార్య, ఒక కుమారుడు ఉన్నారు. కాగా భార్య గర్భవతిగా ఉన్నట్లు తెలిపారు. దింతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ మహేష్ పరిస్థితి విషమంగా వున్నట్లు సమాచారం. ఈ ప్రమాదంపై సమాచారం అందిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలపై ఆరాతిస్తున్నారు.

## ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు ఉంటే సవరించుకోవాలి



**చండూరు, 1జనవరి, ప్రభాతవార్త:**

చండూరు మున్సిపాలిటీకి సంబందించి వార్డుల వారిగా ఓటరు జాబితా సిద్దం చేయబడించదని, దీనిపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే క్లియర్ చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ఎల్.మల్లేశం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. చండూరు మున్సిపాలిటీకి సంబందించి వార్డుల వారి ఓటుర్ల వివరాలను వెల్లడించారు. మొత్తం ఓటర్లు 11,370కాగా, పురుషులు 5,652, స్త్రీలు 5,717, ఇతరులు 1 ఉన్నట్లు, వార్డువారీ ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు, తొలగింపులు సవరించుకోవాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారులు, జిల్లా స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం అనంతరం తుది జాబితా ఈ నెల 10వ తేదీన ప్రచురించనున్నట్లు వెల్లడించారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 01**

నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంను సీనియర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సాగర్ల సైదులు, నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు రేగట్టె. శ్రీనివాస్ రెడ్డితో కలిసి శాల్వాలతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



# నేరాలు-దారుణాలు

## సాయిమందిరానికి రూ.3లక్షల విరాళం

**మునగాల ,జనవరి 1, ప్రభాతవార్త**

:మండల కేంద్రం శివారులో గల శ్రీహారిహారసుత అయ్యప దేవాలయం ప్రాంగణంలో గల సాయిమందిరానికి గ్రామానికి చెందిన దేవినేని సీతరామయ్య మాధవి దంపతులు గురువారం రూ.3లక్షల విరాళం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషిగా విరాళం అందించినట్లు తెలిపారు. సాయిమందిరంలో గల శ్రీషిర్డి విగ్రహానికి సింహాసనం, మకరతోరణం ఏర్పాటు చేసేందుకు ఈ మొత్తాన్ని వినియోగించాలని దాత కోరినట్లుసాయిమందిరం నిర్వాహకులు దేవినేని రవికుమార్ తెలిపారు. సాయిమందిరానికి నిరంతరం ఆర్థికసాయం చేసి అభివృద్ధి చేస్తున్న సీతరామయ్య దంపతులను సాయి భక్తులు అభినందించారు.

## ప్రశాంతంగా నూతన సంవత్సర వేడుకలు



**మునగాల ,జనవరి 1, ప్రభాతవార్త :**

మునగాల మండల పరిధిలోని పలు గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ చిన్న పెద్ద తారతమ్య భేదాలు లేకుండా ప్రతి ఒక్కరు ఈ వేడుకల్లో ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందోత్సవం మధ్య గడిపారు. ఆంగ్ల సంవత్సరాదిని మండల వ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా బాణాసంచాలు కాల్చడం కేకులు కట్ చేయడం తదితర కార్యక్రమాలు చేపట్టి ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియాలో ప్రతి ఒక్కరు మెసేజ్ ల రూపంలో శుభాకాంక్షలు తెలిపి వేడుకల్లో పాల్గొన్నారు. మహిళలు వాకిళ్ళ ముందు ముగ్గులు వేస్తూ రంగుల తో కొత్త సంవత్సర వేడుకలకు స్వాగతం పలికారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మునగాల సీఐ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై ప్రవీణ్ కుమార్ బందోబస్తు చర్యలు చేపట్టారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని పలువురుని చైతన్య పరుస్తూ ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కృషి చేశారు. దీంతో గ్రామాల్లో ఎలాంటి అల్లర్లు ఘర్షణలు తావివ్వలేదని పలువురు తెలుపుతున్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**అనంతగిరి జనవరి 01 :**



మండల పరిధిలోని మొగలాయి కోట గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ గోపాలదాసు సైదమ్మ మృతి చెందారు. సైధమ్మ కుటుంభం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న స్థానిక మాజీ సర్పంచ్ లింగ రాఘవరెడ్డి తన లింగ కోటమ్మ రాఘవరెడ్డి ఫౌండేషన్ ద్వారా రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సైదమ్మ మరణం బాధాకరమని వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. స్థానిక సర్పంచ్ లింగ రామ తారక సత్యనారాయణ రెడ్డి సహకారంతో సైదమ్మ కుటుంబానికి ఆసరాగా ఉంటానని హామీ ఇచ్చారు.

## వ్యవసాయ బావిలో పడి వ్యక్తి మృతి

**కోదాడ, జనవరి 1, ప్రభాతవార్త :**



వ్యవసాయ బావిలో పడి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కలకొండ నాగార్జున ( 35) అదే గ్రామానికి చెందిన జిల్లా ముక్తేశ్వరరావు యొక్క వ్యవసాయ భూమిలో నీటి బావిలోకి దిగి పైపు, ఫుట్ బాల్ పైకి తీస్తుండగా ప్రమాదవశాత్తు నీళ్లలో మునిగి ఊపిరాడక మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య కలకొండ స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి తెలిపారు.

# పెన్షనర్లకు ఘన సన్మానం



**నడిగూడెం, జనవరి 1, ప్రభాతవార్త:**

నడిగూడెం మండల రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నూతన ఒరవడికి శ్రీకారం చుట్టింది. పెన్షనర్ల జన్మదినోత్స వాలను సంవత్స రం అంతా ప్రతినెల నిర్వహించాలని నిర్ణయించారు .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ ఆధ్వర్యంలో జనవరి ఒకటో తేదీన జన్మించిన పెన్షనర్ల జన్మదినోత్స వాలను నిర్వహించారు. నడిగూడెం మండల యూనిట్ ఆధ్వర్యంలో నడిగూడెం మండలంలోని పెన్షనర్ల గృహాలను సందర్శించి శాలువాతో సన్మానించి, స్వీట్లు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు, నూతన సంవత్స ర శుభాకాంక్షలు తెలిపారు . జనవరి 1న జన్మదినం జరుపుకుంటున్న నడిగూడెం మండల పెన్షనర్లు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. తమ సంఘం ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. శంభుని దుర్గాబాయి, యలక రంగమ్మ, దున్నా పద్మ, దున్నా సదాలక్ష్మి, ప్రేమ, పోలా సూర్య కళ, దున్నా అంజయ్య లను వారి గృహాలను సందర్శించి సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా శాఖ జాయింట్ సెక్రెటరీ గుండు అనంత రాములు, మండల శాఖ అధ్యక్షులు ఎండి ఖలీల్ అహ్మద్, కార్యదర్శి ఎల్ బాలాజీ నాయక్, ఆర్థిక కార్యదర్శి ఎండి ఇబ్రహీం, అసోసియేట్ అధ్యక్షులు అలుగుపల్లి అప్పారెడ్డి, కార్యవర్గ సభ్యులు వేపూరి రాములు, సీనియర్ పెన్షనర్ ఎండి జానిమియా, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మండలంలో నూతన సంవత్సర వేడుకలు

**నడిగూడెం, జనవరి 1, ప్రభాతవార్త**

:మండలంలో నూతన సంవత్స ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. నూతన సంవత్స ర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన ఆంగ్ల సంవత్స రంలో అంతా మంచి జరగాలని భగవంతుని ప్రార్థించారు. మండలంలోని శ్రీ కోదండ రామస్వామి, ఆంజనేయస్వామి, షిరిడి సాయిబాబా మందిరాలలో ప్రత్యేక పూజలు చేపట్టారు. స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో నూతన సంవత్స ర వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రిన్సి పాల్ చింతలపాటి వాణి, ఉపాధ్యాయులు కేక్ కట్ చేశారు. స్వీట్లు పంపిణీ చేసి విద్యార్థులను



ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్క ృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. నూతన ఆంగ్ల సంవత్స రంలో అంతా మంచి జరగాలని విద్యార్థులు మంచిగా చదువుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. హుజూర్నగర్ లో జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్ లో సైన్స్ విభాగంలో గ్రీన్ ఎనర్జీ అనే అంశంపై ఎగ్జిబిట్ ప్రదర్శించి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంతో గైడ్ టీచర్లు ఎస్. రజిని, భగీరథి లను ప్రిన్సిపాల్ వాణి, ఉపాధ్యాయులు అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో నూతన సంవత్స ర వేడుకలు ఘనంగా నిర్వహించగా నూతన సర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు. నూతన సంవత్స ర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామాపురం సర్పంచ్ మోత్కూరి వెంకటరెడ్డి, నడిగూడెం సర్పంచ్ దున్న శ్రీనివాస్ పలువురు ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు ప్రజలకు నూతన సంవత్స ర శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

## మాజీ ఎమ్మెల్యే ను కలిసిన బిఆర్ఎస్ నాయకులు



**అనంతగిరి జనవరి 01 ప్రభాత వార్త:**

మండల పరిధిలోని వాయిలసింగవరం బిఆర్ఎస్ నాయకులు గ్రామ అధ్యక్షుడు కంటు శ్రీకాంత్ ఆధ్వర్యంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ను కలిసి నూతన సంవత్స ర శుభాకాంక్షలు తెలిపారు. గురువారం కోదాడ పట్టణంలోని ఆయన గృహానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. పార్టీ బలోపేతంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మేళ్లచెర్వు గురవయ్య, దాసరి వీరబాబు, బొర్రా యశ్వంత్, గొడుగు గోపి, గుడపురి కృష్ణ, గరిడేపల్లి రామారావు, బుర్ర బాబు, చింత రాములు, కలకొండ బిక్షం, కంటూ శ్రీను, కంటూ గోపి, గుడపురి అశోక్, శీలం ఆంజనేయులు, లింగనబోయిన వెంకన్న పాల్గొన్నారు.

## మాస్టర్ ఆర్ట్ లో కార్తీక్‌కు గోల్డ్ మెడల్

**అనంతగిరి జనవరి 01 ప్రభాత వార్త:**



వాయిల సింగారం గ్రామానికి చెందిన మేళ్లచెర్వు కార్తీక్ రాజు జాతీయ స్థాయి మాస్టర్ ఆర్ట్ లో గోల్డ్ మెడల్ సాధించి అంతర్జాతీయ పోటీల్లో ఎన్నికయ్యాడు. గురువారం సర్పంచ్ నదిగామ శ్రీనివాసరావు కార్తీక్ రాజును ఘనంగా సన్మానిం చారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటీవల ముంబై నగరంలో నిర్వహిం చిన అతిపెద్ద జాతీయస్థాయి మాస్టర్ ఆర్ట్ పోటీల్లో మొదటి బహుమతి పొంది గోల్డ్ మెడల్ సాధించడం హర్ష నియమన్నారు. కార్తీక్ రాజు ప్రతిభతో గ్రామానికి గర్వించదగ్గ కీర్తి వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఉత్తమ ప్రతిభను కనబరిచి గ్రామానికి రాష్ట్రానికి దేశానికి మంచి గుర్తింపుని తీసుకురావాలని ఆయన కాంక్షించారు. అనంతరం కార్తీక్ రాదని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గుండ్లపల్లి వెంకన్న, మేళ్లచెరువు జాకరయ్య, పగిడి రామారావు, గూడపూరి కృష్ణ, శీలం సైదులు, చిప్పల వెంకటి, బుర్ర వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ధనుర్మాస వేడుకలు



**కోదాడ టౌన్ జనవరి 1 ప్రభాతవార్త**

స్థానిక శ్రీ గుంటి రంగనాథ స్వామి రంగని గుడి నందు గురువారం ధనుర్మాస 17వ రోజు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంగ్ల సంవత్సర నూతన క్యాలెండర్ను ఆలయ ప్రధాన అర్చకులు నల్ల చక్రవర్తుల రాఘవాచార్యులు ఆలయ కార్య నిర్వహణ అధికారి తుమ్మల వెంకట చలపతి లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వేనేపల్లి శ్రీనివాసరావు, గుడి గుంట్ల భాస్కర్, గుడిగుంట్ల హరిబాబు తదితరులు పాల్గొన్నారు

## పెనుయేలు సేవలు అభినందనీయం

**మునగాల, జనవరి 1, ప్రభాతవార్త :**

క్రైస్తవ పెనుయేలు వర్షిప్ సెంటర్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు బిషప్



డాక్టర్ జె. సుదర్శనం చేస్తున్న సామాజిక, ఆధ్యాత్మిక కా ం ్య ( క ్ వ ా ల ు అభినందనీయమని సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ అన్నారు. గురువారం క్యాలెండర్ ఆవిష్కరించారు . నూతన సంవత్స రంలో క్రైస్తవు లు అందరూ సంతోషంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆత్మీయంగా ఎదగాల్సిన అవసరం ఉందని సూచించారు. సూర్యాపేట జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ మీడియా కన్వీనర్ జె జె సామ్యూల్ సన్ క్రైస్తవుల సమస్యలను దృష్టికి తీసుకుపోవటంతో ఆమె తీర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మండల కేంద్రంలో క్రైస్తవ భవన్ నిర్మాణానికి, క్రైస్తవుల స్మశాన వాటిక ప్రహరీ గో డనిర్మాణానికి, రానున్న ఎలక్షన్స్ లో మండలంలోని క్రైస్తవులకు కో ఆప్షన్ పదవిని నియమించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం క్రైస్తవులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెనుయేలు సంస్థ అధ్యక్షులు జె జె శామ్యూల్ సన్, జె. ప్రవీణ్, ఎం రాజేష్, జి ప్రభాకర్, లూకా, సుధాకర్, ఉదయ్, డాక్టర్ యశ్రోన్, సుదర్శన్, ఎలీషా, సమూయేలు, సంఘపెద్దలు, పాల్గొన్నారు.




## నిత్యవసర సరుకుల పంపిణీ



**నడిగూడెం, జనవరి 1, ప్రభాతవార్త :**

నూతన సంవత్సరం సందర్భంగా చాకిరాల గ్రామంలో ఉపసర్పంచ్ యాతాకుల నాగజ్యోతి ప్రమోద్ ఆధ్వర్యంలో నిత్యవసరకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామపంచాయతీ సర్పంచ్ మొగల గాని రమ్య నాగేంద్రబాబు, మాజీ ఎంపీపీ జ్యోతి మధు బాబు వార్డ్ మెంబర్స్ మాతంగి జాను కందిమల్ల విజయలక్ష్మి యాతాకులు ఎంకన్న చేకూరు శివ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## సాయి మందిరంలో అన్నదానం

**నడిగూడెం, జనవరి 1, ప్రభాతవార్త:**

నడిగూడెం సాయిబాబా మందిరంలో కేక్ కత్తిరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాతల దాతృత్వంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సాయి సేవా సమితి ప్రధాన కార్యదర్శి ఎం వి రమణారావు మహేష్ మందిర పూజారి రాజశేఖర్ శర్మ కమిటీ సభ్యులు వందనపు మోహన్రావు దయాకర్ సిహెచ్ సత్యనారాయణ భువనగిరి ఉపేందర్ లావూరి సునీల ఉషారాణి కాపర్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఆలయంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

## అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి



**నడిగూడెం, జనవరి 1, ప్రభాతవార్త :**

నూతన సంవత్స రం అందరి జీవితంలో ఆనందం వెలుగు నింపాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్స న్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ భగవంతున్ని ప్రార్థించారు. గురువారం నూతన సంవత్స ర వేడుకలలో సందర్భంగా చర్చిలలో గుళ్ళలో ప్రత్యేక ప్రార్థనలు పూజలలో పాల్గొన్నారు. గ్రామ యువకులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు . చైర్ పర్స న్ తిరుపతమ్మ మాట్లాడుతూ రైతులకు మంచి పంటలు పండాలని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభించాలని కార్మికులకు కర్షకులకు ఉపాధి లభించాలని ఉద్యోగస్తులకు మంచి జరగాలని వ్యాపారస్తులకు వ్యాపారాలు మంచిగా జరగాలని ప్రజలకు మేలు జరిగి సోదర భావంతో కలిసికట్టుగా గ్రామాన్ని మండలాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు .మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహాయ సహకారాలతో గ్రామం తో పాటు మండలంలో ఉన్న ప్రధాన సమస్యలు పరిష్కరించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారన్నారు .మంత్రి ఎమ్మెల్యే తోనే మండలం అభివృద్ధి సాధ్యమన్నారు. పలుచోట్ల స్థానిక యువకులతో కలిసి చైర్పర్స న్ కేక్ కట్ క్రమ కార్యక్రమాలలో చైర్ పర్స న్ పాల్గొన్నారు. అంతరం యువకులు చైర్మన్ ని ఘనంగా శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఏలూగురి నాగరాజు, 1వార్డ్ నెంబర్ దున్న శ్రీకాంత్, విజయ్, సమద్, శ్రీరామ్, సందీప్, దినేష్, శ్రీను, గోపాల్, వంశీ ,మామిడి రామకృష్ణ, మమత వేణు, ఉప్పలి ,గోపయ్యా, విజయ్ ,కమలాకర్ ,రిక్కీ పవన్, భాస్కర్ ఖుషి ,రాజేష్ ,సందీప్, అరవింద్, నాగరాజు, భాను పాల్గొన్నారు.

## బుద్ధవనంలో కేక్ కటింగ్ సంబరాలు

**నాగార్జునసాగర్, ప్రభాతవా జనవరి, 1:**

నాగార్జునసాగర్ లోని పర్యాటక కేంద్రం బుద్ధ వనములో గురువారం నూతన సంవత్సరం 2026 ప్రారంభం సందర్భంగా మహాస్థూపంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో బుద్ధవనం పర్యాటక కేంద్రంగా మరింతగా ప్రసిద్ధి పొందాలని దానికి తగ్గట్టుగా బుద్ధ వనం సిబ్బంది తమ విధులలో ఉత్సాహంగా పాల్గొనే విధంగా ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టూరిజం డి ఈ శ్రీనివాస్ రెడ్డి, బుద్ధ వనం ఎస్టేట్ మేనేజర్



రవిచంద్ర, టూరిజం గైడ్ సత్యనారాయణ, బుద్ధవనం సిబ్బంది పాల్గొన్నారు.

## నాగార్జున సాగర్ వార్త

## కమ్మ సంఘం తరపున పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేత

### మాజీ ఎంపీపీ చేకూరి హనుమంతరావు

**నిడమనూరు ప్రభాతవార్త జనవరి1**

మండలంలోని శాఖాపురం గ్రామంలో ఆర్థికంగా వెనుకబడి ఉన్న పేద విద్యార్థులకు కమ్మ సంఘం ఎల్లప్పుడు అండగా ఉంటుందని మాజీ ఎంపీపీ చేకూరి హనుమంతరావు అన్నారు. కమ్మవారి సంఘం నల్లగొండ జిల్లా కమిటీ, మిర్యాలగూడ కమ్మవారి సంఘం సంఘం ఆధ్వర్యంలో మండలంలోని చేకాపురం గ్రామంలో నలుగురు కమ్మ పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి పదివేల చొప్పున 40000/ వేల రూపాయల చెక్కులను ఆర్థిక సహాయం గురువారం మాజీ ఎంపీపీ చేకూరి హనుమంతరావు చేతుల మీదుగా అందజేశారు. కమ్మ సంఘం కమిటీ వారు విద్యార్థులు



తల్లిదండ్రులకు అందజేశారు ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ కమ్మ సంఘం కోశాధికారి . పరిమి రామ అవతారం, శాఖాపురం సర్పంచ్ చేకూరి సూర్యనారాయణ, నాయకులు కట్టా నరసింహారావు, చేకూరి సుధాకర్, మేక సత్తిబాబు కమ్మ సంఘం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర గూడెం ప్రాథమిక పాఠశాలకు ఆటవస్తువులు అందజేత

**నిడమనూరు ప్రభాతవార్త జనవరి1**



మండలంలోని వడ్డెర గూడెం పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నూతన సంవత్సరం రోజున గురువారం ఆట వస్తువుల కింద విరాళంగా వడ్డెర గూడెం గ్రామ సర్పంచి గోగుల సుజాత నాగయ్య నగదుగా 1,000రూపాయలు ఆట వస్తువులకు పాఠశాల ఉపాధ్యాయులకు విద్యార్థులకు నగదు అందజేశారు. అందజేసినందులకు ఉపాధ్యాయులు విద్యార్థులు సర్పంచికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## హాలియా మున్సిపాలిటీ ఓటర్ల జాబితా సిద్ధం

**హాలియా, ప్రభాతవార్త, జనవరి1:**

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన హాలియా మున్సిపాలిటీ ఓటర్ల జాబితాను మున్సిపల్ అధికారులు గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ కమిషనర్ రామదుర్గారెడ్డి మాట్లాడుతూ త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరుగును నేపథ్యంలో ఓటర్ల జాబితాను విడుదల చేసినట్లు తెలిపారు. గడిచిన శాసనసభ నియోజకవర్గ ఓటర్ల జాబితా ఆధారంగా డ్రాఫ్టును విడుదల చేసినట్లు హాలియా మున్సిపాలిటీలో మొత్తం 12, 807 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 6,270 మంది, మహిళలు 6,529 మంది, ఇతరులు ఇద్దరు ఓటర్లు ఉన్నట్లు 12 వార్డులకు ఓటర్ జాబితాను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఓటర్ జాబితా పై అభ్యంతరాల నేపథ్యంలో ఈనెల 5వ తేదీన అఖిలపక్ష పార్టీల సమావేశం నిర్వహించనున్నట్లు, ఆరవ తేదీన జిల్లాస్థాయి సమావేశం నిర్వహించి 10వ తేదీన తుది జాబితాను విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆయా వార్డుల



వారిగా ఓటర్లు తమ ఓటర్ జాబితాలను పరిశీలించి ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే వెంటనే సంబంధిత కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఓటర్ జాబితాలను హాలియా మున్సిపాలిటీ కార్యాలయం, తాసిల్దార్ కార్యాలయం, నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం, మిర్యాలగూడ ఉప కలెక్టర్ కార్యాలయంలో ప్రజల పరిశీలనకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెగిపడిన ॥ కేవీ విద్యుత్ లైన్.. పునరుద్ధరించిన అధికారులుగుర్రంపోడు

**జనవరి 1, ప్రభాతవార్త**

:గుర్రంపోడు మండల కేంద్రంలోని నల్లగొండ రోడ్డు లోని రైస్ మిల్లు సమీపంలో ప్రమాదవశాత్తు 11 కేవీ విద్యుత్ లైన్ తెగి కింద పడింది. లైన్ ఒక్కసారిగా తెగిపడటంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. ఈ ఘటనతో మండలంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు



అంతరాయం ఏర్పడింది.స్థానికులు విద్యుత్ అధికారులకు సమాచారం అందించారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా విద్యుత్ శాఖ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మరమ్మతులు ప్రారంభించారు. విద్యుత్ లైన్ పునరుద్ధరణ పనులు వేగంగా పూర్తి కావడంతో పెను ప్రమాదం తప్పినట్లయింది.ప్రస్తుతం మరమ్మతులు పూర్తి కావడంతో విద్యుత్ సరఫరాను అధికారులు పునరుద్ధరించారు. విద్యుత్ లైన్ల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా తీగలు తెగిపడితే వెంటనే విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేయాలని కోరారు.

## మున్సిపాలిటీ ఎన్నికలపై ఓటరు జాబితా తయారీకి ఎన్నికల సంఘం



**నాగార్జునసాగర్ ప్రభాతవార్త జనవరి.**

.12026 మున్సిపాలిటీ లో ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నాహాలు మొదలుపెట్టింది. ఇందులో భాగంగా ఓటర్ల జాబితా సవరణకు నోటిఫికేషన్ నెం.1362/గిళీనిదిగిలిత్బీ/2025, 29.12.2025 ప్రకారం నందికొండ మున్సిపాలిటీ పరిధిలో జరిగే పట్టణ స్థానిక సంస్థల సాధారణ ఎన్నికలు-2026 నేపథ్యంలో, నందికొండ మున్సిపాలిటీకి సంబంధించిన డ్రాఫ్ట్ వార్డుల వారిగా ఓటర్ల జాబితాలు సిద్ధం చేయబడి, ప్రజల పరిశీలన కోసం 01.01.2026 నుండి ప్రచురించబడినట్లు మున్సిపల్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.శాసనసభ నియోజకవర్గ ఓటర్ల జాబితాను ఆధారంగా తీసుకొని, తెలంగాణ మున్సిపాలిటీల చట్టం, 2019 మరియు సంబంధిత నియమాల ప్రకారం, నందికొండ మున్సిపాలిటీలోని మొత్తం 12 వార్డులకు గాను డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలు తయారు చేయబడ్డాయని తెలిపారు.నందికొండ మున్సిపాలిటీ – ఓటర్ల వివరాలు (డ్రాఫ్ట్):!! మొత్తం ఓటర్లు : 13503.. పురుష ఓటర్లు : 6437.. మహిళా ఓటర్లు : 7066.. ఇతరులు (గిబి) : 11. మున్సిపల్ కమిషనర్ కార్యాలయం, నందికొండ మున్సిపాలిటీ2. జిల్లా కలెక్టర్ కార్యాలయం, నల్గొం3. ఉప కలెక్టర్ కార్యాలయం, మిర్యాలగూ4. తహసీల్దార్ కార్యాలయం, పెద్దవూర మండలంఈ డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలు పైన తెలిపిన కార్యాలయాలలో కార్యాలయ సమయాలలో ప్రజల పరిశీలనకు అందుబాటులో ఉంటాయని తెలిపారు:ఓటర్ల జాబితాలో ఎవరి పేరు: వదిలివేయబడినట్లయితే, లేదా!! తప్పుగా చేర్చబడినట్లయితే, లేదా!! ఏవైనా వివరాలు తప్పుగా ఉన్నట్లయితే,అటువంటి వారు మున్సిపల్ కార్యాలయంలో క్లెయిమ్ లేదా అభ్యంతరాలు దరఖాస్తు ద్వారా దాఖలు చేయవలసి ఉంటుందని స్పష్టం చేశారు.ఎన్నికల షెడ్యూల్ (ఓటర్ల జాబితా సంబంధిత):.. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా ప్రచురణ : 01.01.2026.. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం (గిలితీ స్థాయి) : 05.01.2026.. జిల్లా స్థాయి సమావేశం : 06.01.2026.. తుది పోలింగ్ స్టేషన్ వారీ ఓటర్ల జాబితా ప్రచురణ : 10.01.2026 అని తెలిపారు.అన్ని అభ్యంతరాలు మరియు క్లెయిమ్‌ల పరిష్కారం అనంతరం, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 10.01.2026 న తుది ఓటర్ల జాబితా ప్రచురించబడుతుందని మున్సిపల్ కమిషనర్ తెలిపారు.నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని అర్హులైన ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ వివరాలను తప్పనిసరిగా పరిశీలించాలని ఆయన కోరారు.



## కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ కోటిరెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 1:**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును మాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకల్లు జగదీశ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా కేటీఆర్ కు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన వర్ర వెంకట్ రెడ్డి

**హాలియా,ప్రభాతవార్త, జనవరి 1:**

అనుముల మండలం మదర్ గూడెం గ్రామపంచాయతీ పుర ప్రముఖులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పేరూరు స్వయంభు సోమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ రిక్కల కొండారెడ్డి, శివారెడ్డి, ప్రసాద్ రెడ్డి, శేఖర్ రెడ్డి, వెంకట్ రెడ్డిల మాతృమూర్తి రిక్కల సీతమ్మ గురువారం మృతి చెందడంతో రిక్కల వెంకటరెడ్డి స్వగృహం మదార్ గూడెంలో లో రిక్కల సీతమ్మ పార్థివ దేహానికి తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు వర్ర వెంకటరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట కర్ణ నర్సిరెడ్డి, రావుల వెంకటేశ్వర్లు గౌడ్ ,వెంపటి అశోక్, రిక్కల కర్ణాకర్ రెడ్డి, కర్ణ వెంకటరామిరెడ్డి , రావులపాటి ఎల్లయ్య, మారిపాక మల్లికార్జున్ గౌడ్, తదితరులు ఉన్నారు.



## ఖమ్మం బహిరంగ సభకు భారీగా తరలిరావాలి





మర్రిగూడ / గట్టుప్పల, జనవరి 01 (ప్రభాత వార్త):

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) గట్టుప్పల మండల కార్యవర్గ సమావేశం గురువారం గట్టుప్పల మండలంలో నిర్వహించారు. ఈ సమావేశానికి మండల సిపిఐ కార్యదర్శి భీమనపల్లి రమేష్ అధ్యక్షత వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి, శాసనమండలి సభ్యులు (ఎంఎల్సీ) నెల్లికంటి సత్యం హాజరై మాట్లాడారు. ఎర్రజెండా పార్టీ ఎప్పుడూ కష్టకాలంలో పేదల పక్షాన నిలబడుతుందని, కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల చరిత్రలో పేదల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ వస్తోందని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఖమ్మంలో నిర్వహించనున్న బహిరంగ సభకు గట్టుప్పల మండలం నుంచి భారీ సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని పిలుపునిచ్చారు. పేదలకు ఇళ్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. రానున్న ఎంపీటీసీ ఎన్నికల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో సిపిఐ పోటీ చేయాలని, గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుర్జా రామచంద్రం, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి తీర్పారి వెంకటేశ్వర్లు, గట్టుప్పల టౌన్ సెక్రటరీ కారంగి శ్రీను, సీనియర్ నాయకులు రాపోలు సత్తయ్య, మండల కార్యవర్గ సభ్యులు ఐత రాజు లక్ష్మయ్య, అనుమల శేఖర్, రావుల లక్ష్మయ్య, వెల్మకన్నె గ్రామ కార్యదర్శి కందాల ముత్యం, దెండే నరసింహ, దోటి రాజు, పెరుమళ్ల నరేష్ (వార్డు మెంబర్) తదితరులు పాల్గొన్నారు.

## సత్యనారాయణరెడ్డి మృతి బాధాకరం



చింతపల్లి, 1జనవరి, ప్రభాతవార్త:

చింతపల్లి మండలపరిధిలోని విజమూరు గ్రామానికి చెందిన దొంతం సత్యనారాయణ రెడ్డి మృతి బాధాకరమని బిఆర్ఎస్‌పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఇటీవలే సత్యనారాయణరెడ్డి మృతి చెందిన విషయం తెలుసుకొని గురువారం మృతుని కుటుంబ సభ్యులను రవీంద్ర కుమార్ పరామర్శించారు. మృతుని చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఆయన వెంట దండేటికార్ ప్రసాద్, చందర్, జంగయ్య, దాసు, బాల్ సింగ్, వెంకట్ రెడ్డి, వెంకటయ్య, తదితరులు వున్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ



కొండమల్లేపల్లి, 1జనవరి, ప్రభాతవార్త:

ఆడబిడ్డలకు ఆడబిడ్డలకు చీరను సారెగా పెట్టడం తెలుగింటి సంప్రదాయమని, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళకు చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి అన్నారు. కొండమల్లేపల్లి పట్టణంలో 9వ వార్డులో గురువారం మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పండుగలు, వివాహాలవంటి శుభ సందర్భంలో ఆడబిడ్డలకు చీరను సారెగా పెట్టడం తెలుగింటి సంప్రదాయంగా వస్తుందని, తెలంగాణలో మన కాంగ్రెస్ ప్రభుత్వం 18 ఏళ్ల నిండిన ప్రతి ఆడబిడ్డకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని అన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొడిదాల పద్మా వెంకటయ్య, 9వ వార్డు సభ్యులు బొడిగె శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## రాములు ఆశయాల స్ఫూర్తితో యువత పనిచేయాలి



మర్రిగూడ, జనవరి 01 ప్రభాతవార్త:

ఎర్రజాల రాములు 13వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో యువత ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని పోరాట పటిమతో పనిచేయాలని అఖిల భారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్) జిల్లా అధ్యక్షులు బూడిద సురేష్ పిలుపునిచ్చారు. సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శి మేతరి యాదయ్య అధ్యక్షత వహించారు. సురేష్ మాట్లాడుతూ.. రాములు మండలానికి మొట్టమొదటి పార్టీ కార్యదర్శిగా, కుదాబక్షపల్లి గ్రామ సర్పంచిగా ఏకధాటిగా 25 సంవత్సరాల పాటు ప్రజలకు సేవలందించారని గుర్తు చేశారు. అనేక మంది కార్యకర్తలు సింగిల్ విండో డైరెక్టర్లు, వార్డు సభ్యులు, ఉపసర్పంచులుగా ఎన్నికై పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లారని తెలిపారు. దున్నేవాడికే భూమి కావాలి, పనికి తగ్గ కూలి అందాలి" అనే నినాదాలతో భూస్వాములపై పోరాటాలు నడిపి, ధైర్యానికి మరో పేరుగా రాములు నిలిచారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళ్లెం యాదిరెడ్డి, ఆకుల రఘుమయ్య, చెల్లం పాండురంగారావు, ఇస్కిళ్ల మహేందర్, యాట యాదగిరి, సిరగోని బలరాం, రాబోతు ముత్తయ్య, మాల సత్తయ్య, కుటుంబ సభ్యులు ఎర్రజాల మహేందర్, ఎర్రజాల భాస్కర్, పొట్ట అశోక్, పొట్ట గిరి, పాల్గొన్నారు.

## ఐతరాజు రమేష్‌కు బీమా రంగంలో వరుసగా మూడోసారి అవార్డు



మర్రిగూడ జనవరి 01 ప్రభాతవా

శివన్నగూడ గ్రామానికి చెందిన ఐతరాజు రమేష్ బీమా రంగంలో తన ప్రతిభను మరోసారి చాటుకున్నారు. జీవిత బీమా రంగంలో ప్రతి సంవత్సరం అందిస్తున్న విశిష్ట సేవలు, వ్యాపారంలో చూపిన అత్యుత్తమ ప్రతిభకు గాను ఎల్ఐసి (మిలియన్ డాలర్ రౌండ్ టేబుల్) – గెలీత వారు 2025-2026 సంవత్సరానికి గాను ఐతరాజు రమేష్‌ను వరుసగా మూడో సంవత్సరం అంతర్జాతీయ-జాతీయ అవార్డుకు ఎంపిక చేసినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా సీనియర్ డివిజనల్ మేనేజర్ సంధ్యారాణి ఐతరాజు రమేష్ సాధించిన ఘనతపై హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో చైతన్యపురి బ్రాంచ్ మేనేజర్ రాతిరామ్, డెవలప్‌మెంట్ ఆఫీసర్ వివేకవర్ధన్ రెడ్డి, అలాగే పలువురు సీనియర్ ఎల్ఐసి అధికారులు పాల్గొని ఐతరాజు రమేష్‌ను అభినందనలు తెలిపారు. వరుసగా మూడో సంవత్సరం ఎల్ఐసి అవార్డు సాధించడం బీమా రంగంలో ఐతరాజు రమేష్ నిబద్ధతకు, సేవాభావానికి నిదర్శనమని పలువురు కొనియాడారు.

## సిపిఐ బహిరంగ సభను జయప్రదం చేయండి

చండూరు, 1జనవరి, ప్రభాతవార్త:



జనవరి 18న ఖమ్మం పట్టణంలో సిపిఐ శతజయంతి ఉత్సవాల ముగింపు బహిరంగ సభకు వేలాదిగా తరలి రావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కోరారు. గురువారం చండూరు మండల కార్యవర్గ సభ్యుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. రానున్న మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నలపరాజు రామలింగయ్య, ఆర్ అంజలి చారి, బోలుగురి నరసింహ, గురుజ రామచంద్రం తీర్పార్ వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ సభ్యులు తిప్పర్తి రాములు, చలపతి, బి లాలు ,మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్, చాపల శ్రీనివాస్, రమేష్, బుర్ర శేఖర్, బొడ్డు వెంకన్న, పల్లె యాదయ్య, దోటి వెంకన్న, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనే లక్ష్యం:



మర్రిగూడ: జనవరి 01 ప్రభాతవా

ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడమే తన ప్రధాన లక్ష్యమని, అందుకోసం తన శక్తి మేరకు నిరంతరం కృషి చేస్తానని మండలంలోని యరగండ్లపల్లి యువ సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ అన్నారు. గురువారం ఆయన ఆధ్వర్యంలో మాల్ లైఫ్ స్టార్ హాస్పిటల్ సహకారంతో గ్రామంలో నిర్వహించిన ఉచిత మైగా వైద్య శిబిరం సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామ అభివృద్ధితో పాటు గ్రామ ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. పుట్టిన ఊరుకు సేవ చేసుకునే అవకాశం కల్పించిన ప్రజలందరికీ తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు.

## కేంద్రం నిర్ణయం హర్షించదగ్గ విషయం

చండూరు, 1జనవరి, ప్రభాతవార్త:



సిగరెట్, బీడీ, పాన్ మసాలాలపై సుంకం పెంపు పట్ల టుబాకో కంట్రోల్ అవార్డు గ్రహీత, పౌర సరఫరాలశాఖ ఎన్ఫోర్స్‌మెంట్ డిటీ మాచన రఘునందన్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వినియోగం తగ్గాలంటే వాటి ధరలు అధికం కావడం కూడా వాంఛనీయ పరిణామమని అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంవల్ల జన బాహుళ్య పొగాకు ఉత్పత్తుల వినియోగాన్ని గణనీయంగా తగ్గించే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. "ఆరోగ్య భారత్" సాధన దిశగాపొగాకు ఉత్పత్తుల విక్రయాలపై సుంకం అధికం చేయడంవల్ల సిగరెట్ రూ.70 అవుతుందని, ఇది ధూమపానం సేవించేవారికి "ఇంత పెట్టడం అవసరమా?!" అనే ఆలోచన కలిగించడం ఖాయం అని మాచన రఘునందన్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ఘనంగా చంద్రశేఖర్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు.....





చండూరు, 1జనవరి, ప్రభాతవార్త:

చండూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ పుట్టినరోజు వేడుకలను నూతన సంవత్సరంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీలోగల అంగడిపేటలో పుట్టినరోజు వేడుకలను ప్రాథమిక పాఠశాల విద్యార్థుల మధ్య జరుపుకున్నారు. పుట్టినరోజు అంటే కేక్‌కట్ చేసి, అంగు ఆర్భాటాలే కాకుండా సేవామార్గంలో అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని స్వయంగా వడ్డించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ వారి సమస్యలు తెలుసుకున్నారు. పాఠశాల విద్యార్థుల మధ్య తన పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవడం మర్చిపోలేని తీపి జ్ఞాపకమని అన్నారు. ఈ సందర్భంగా అనంత చంద్రశేఖర్‌కు గ్రామ ప్రజలు పెద్దఎత్తున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిక్షపతి గౌడ్, జెల్ల శీను వనస ఆంజనేయులు, చింతకుంట్ల వెంకన్న, నల్ల మధుయాదవ్, పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు



నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 01

నకిరేకల్ నియోజకవర్గ ప్రజలందరికీ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య.గురువారం తన క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి నూతన సంవత్సర వేడుకలలో పాల్గొని ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎంపీటీసీ సీనియర్ నాయకులు దుబ్బాక శ్రీధర్ జన్మదిన వేడుకలలో పాల్గొని కేక్ కట్ చేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి,పసునూరి శ్రీనివాస్,పుల్లెంల మహేష్, దాచేపల్లి రవీందర్,బొబ్బలి దేవేందర్,నరేష్, ఎస్కే జానీ, వాజిద్ అలీ,నడింపల్లి నాగరాజు,ఐతరాజు రమేష్, నడింపల్లి మహేష్ తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెరువుగట్టులో ప్రత్యేక పూజలు


నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 01



ప్రసిద్ధ శైవక్షేత్రం చెరువుగట్టు శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి సన్నిధిలో చిరుమర్తి చేయుట ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ నూతన సంవత్సరం సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు సుఖశాంతులతో వర్ధిల్లేలా దీవించాలని భగవంతుని కోరినట్లు తెలిపారు. ఆయన వెంట బి ఆర్ ఎస్ యువజన మండల అధ్యక్షుడు పుల్లెంల వెంకట్, పట్టణ అధ్యక్షుడు నడింపల్లి మహేష్, రాగిరి శివశంకర్, మేడి శంకర్,యువజన నాయకులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రిని కలిసిన రేగట్టే

నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 01



ఆంగ్ల నూతన సంవత్సర సంవత్సరం ప్రారంభం సందర్భంగా హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డిని నల్లగొండ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగటి మల్లికార్జునరెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రానున్న ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు అండగా ఉంటుందని, కెసిఆర్ సారథ్యంలోనే అభివృద్ధి సాధ్యమని తెలిసేలా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా జగదీశ్వర్ రెడ్డి అన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన మండల నాయకులు

నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 01



నూతన సంవత్సరం సందర్భంగా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశమును నార్కట్పల్లి మండల నాయకులు చెరువు గట్టు ఆలయ మాజీ ధర్మకర్త గడ్డం పశుపతి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ఏపీ లింగోటం కాంగ్రెస్ నాయకులు తండా సైదులు, గద్దగోటి యాదగిరి, కొత్తపేట స్వామి, గట్టిగుండ్ల వెంకన్న, కొరిమి శివరాం, దాసరి శివ తదితరులు ఉన్నారు.

## నూతన సంవత్సరం అందరి జీవితాలలో సంతోషాలు నింపాలి



నార్కట్పల్లి ప్రభాతవార్త జనవరి 01

ఆంగ్ల నూతన సంవత్సరం 2026 నార్కెట్పల్లి గ్రామ ప్రజలందరికీ జీవితాలలో సుఖ సంతోషాలు నింపాలని, రైతులు సుభిక్షంగా ఉండేలా ప్రకృతి కూడా కరుణించాలని నార్కట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ ఆకాంక్షిస్తూ గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గురువారం పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వారిజాల వేణుగోపాలస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆయ నమాట్లాడుతూ ప్రజలందరు ఈ నూతన సంవత్సరంలో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్ కమిటీ సభ్యులు దేవస్థాన అర్చకులు ఆయనకు స్వామివారి శేష వస్త్రాలు తీర్థ ప్రసాదాలను అందించి వేద ఆశీర్వచనం చేశారు. ఆయన వెంట దేవస్థానం డైరెక్టర్ ఐతరాజు రమేష్, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, యాద వెంకన్న,చల్లా వాసుదేవ్, దోసపాటి రఘు, అమరవాది రాములు, దాచేపల్లి రవీందర్, బూరుగు జనార్దన్, మట్టపల్లి నాగరాజు,నడింపల్లి వెంకన్న, ప్రజ్ఞాపూర్ణ శ్రవణ్, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలి

నార్కట్పల్లి ప్రభాతవార్త జనవరి 01



2026 ఆంగ్ల నూతన సంవత్సరంలో ఆరాధ్య దైవమైన చెరువుగట్టు శ్రీ శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆశీస్సులతో చెరువుగట్టు గ్రామస్తులంతా సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ గ్రామ సర్పంచ్ నేతకాని కృష్ణయ్య కోరుకున్నారు. గురువారం నూతన సంవత్సరం సందర్భంగా స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామస్తులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి శేష వస్త్రాలు, తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు వారాల రమేష్, రేగట్టె నవీన్ రెడ్డి,రాజు, శివ,సతీష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కు నూతన సంవత్సర శుభాకాంక్షలు



నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 01

అసెంబ్లీలో తెలంగాణ లారీ యజమానుల సమస్యల గురించి మాట్లాడి వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశంకు నియోజకవర్గ లారీ యజమానులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గురువారం నూతన సంవత్సరం సందర్భంగా నార్కెట్పల్లి లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ అసోసియేషన్ సభ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో చిట్యాల ప్రెసిడెంట్ పాటి దివాకర్ రెడ్డి,నకిరేకల్ సెక్రటరీ వీరారెడ్డి, సభ్యులు మహేందర్ రెడ్డి, జానారెడ్డి,అశోక్ రెడ్డి, సత్తిరెడ్డి, ప్రతాపరెడ్డి,శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## చౌక ధరల దుకాణం ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల

చిట్యాల, జనవరి 1, ప్రభాతవార్త



మున్సిపాలిటీలోని మంజూరైన నాల్గవ చౌక ధరల దుకాణం ను తొమ్మిదవ వార్డులో గురువారం ఎంఎల్ఏ వేముల వీరేశం ప్రారంభించారు. అందుబాటులో ఉన్న వినియోగదారులు సద్వినియోగపరచుకోవాలని సూచించారు. తాసిల్దార్ విజయ, మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, ఇబ్రహీం, బెల్లి సత్తయ్య తదితరులు ఉన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో జయలక్ష్మి

చిట్యాల, జనవరి 1, ప్రభాతవార్త



ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో మండలంలోని చిన్నకాపర్తి లో జరిగిన సంఘటనలో బాధ్యులుగా సస్పెండ్ కాగ, విచారణ అనంతరం ప్రభుత్వం తిరిగి విధులను తీసుకోవడంతో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జయలక్ష్మి గురువారం తిరిగి పదవి బాధ్యతలను చేపట్టారు.

## క్రికెట్ లీగ్ ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల



చిట్యాల, జనవరి 1, ప్రభాతవార్త

యువత అన్ని రంగాలలో ముందుండాలని, క్రీడలతో శారీరికంగా, మానసికంగా దృఢంగా అవుతారని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం చిట్యాల ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంటును ఆయన ప్రారంభించారు. కొద్దిసేపు ఉత్సాహంగా క్రికెట్ ఆటను ఆడారు. మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వెలిమినేడు సింగిల్ విండో చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, నార్కెట్పల్లి సర్పంచ్ జేరిపోతుల భరత్, నార్కెట్పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊషయ్య, పాటి మాధవరెడ్డి తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ ఓటర్ల జాబితా విడుదల

చిట్యాల, జనవరి 1, ప్రభాతవార్త



త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో భాగంగా మున్సిపాలిటీలో ఉన్నటువంటి ఓటర్ల జాబితాను స్థానిక నోటీసు బోర్డు, తాసిల్దార్ కార్యాలయంలో ప్రదర్శించినట్లు మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ తెలిపారు. చిట్యాల మున్సిపాలిటీలో 5929 పురుష ఓటర్లు ఉండగా 6188 మహిళా ఓట్లతో పాటు ఒక ట్రాన్స్ జెండర్ ఓటు కలిపి మొత్తం 12118 ఓట్లు ఉన్నట్లు గా తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఫాతిమా, సిబ్బంది ఉన్నారు.

# బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు....

### సాయినాధున్ని దర్శించుకున్న సింగర్
### .భక్తి గీతాలాపనతో ఆకట్టుకున్న మంగ్లీ
### ....ఆలయానికి పోటెత్తిన భక్తులు

**చింతపల్లి, 1జనవరి, ప్రభాతవార్త:**

చింతపల్లి మండల కేంద్రంలోని సాయి సన్నిధిలో నూతన సంవత్సరం సందర్భంగా 3రోజుల వేడుకల్లో భాగంగా గురువారం తెల్లవారుజామునుంచే ఆలయనికి భక్తులు పోటెత్తారు. ఈ వేడుకలకు సింగర్ మంగ్లీ విచ్చేసి ఆలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ కమిట చైర్మన్, వేద పండితుల మంత్రోచ్ఛరణలతో ఘన స్వాగతం పలికారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మంగ్లీ పాడిన భక్తి పాటలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ధనుంజయ మాట్లాడుతూ ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కోరిన



కోర్కెలు తీర్చే సాయినాధుని కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషంగా ఉండాలని ఆకాంక్షి ంచారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఆలయంలో పంచామృతాలతో బాబాకు అభిషేకం, శ్రీ దత్తాత్రేయ, శ్రీ సాయినాధుని మూలమంత్ర హోమం, నవనారసింహ హోమం, మహా పూర్ణాహుతి, అనంతరం శివాలయంనుండి శ్రీ సాయి సన్నిధి వరకు శోభాయాత్ర (భజనలతో, మేళతాళాలతో) కన్నుల పండుగగా



నిర్వహించామన్నారు. భజనలు, ప్రవచనాలు, శ్రీకృష్ణ గోకులంలో అన్నప్రసాదం కార్యక్రమం ఏర్పాటు చేసి. సాయినాధునికి అష్టోత్తర శత కలిశాభిషేకంతో నూతన సంవత్సర సందర్భంగా 3రోజుల కార్యక్రమాలు నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి వెంకటయ్య, కోశాధికారి ఊరే కృష్ణయ్య, గోశాల నిర్వాహకులు కుంభం పుల్లారెడ్డి, ఆలయ పర్యవేక్షకుడు తడకమల్ల శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు, పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యపై దృష్టి సారించిన పాలకవర్గం



**కొండమల్లేపల్లి, 1జనవరి, ప్రభాతవార్త:**

కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొత్తబావి గ్రామపంచాయతీలో త్రాగునీటి కొరత నివారించుటకు జనవరి ఫస్ట్ రోజున గ్రామపంచాయతీలో వార్డు మెంబర్లతో కలిసి గ్రామ సర్పంచ్ జబ్బు జంగమ్మ యాదయ్య యాదవ్ తీర్మానం చేశారు. మిషన్ భగీరథ నీళ్లు సరైన విధంగా గ్రామంలోని అన్ని ఇళ్లకు అందకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయం తెలుసుకుని, ఈ సమస్యను తీర్చుటకు నెలరోజులలో కొత్త వాటర్ ప్లాంటు ఏర్పాటు చేయుటకు తీర్మానించారు. ఈ కొత్త వాటర్ ప్లాంట్ నిర్మాణం జరిగే వరకు ఈ నెల రోజులు ప్రతి ఇంటికి రెండు వాటర్ క్యాన్లు ( 40 లీటర్లు ) ఉచితంగా ఆటోలో సప్లై చేయడం జరుగుతుందని తీర్మానించారు. తీర్మానం చేసిన వెంటనే గ్రామంలో ఆటోలో ప్యూరిఫైడ్ వాటర్ సప్లై ని సైతం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# సమాజానికి సేవ చేయడమే వైద్య విద్యార్థుల ప్రధాన లక్ష్యం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 01**

నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి కేంద్రంగా నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన శీతాకాల దుప్పట్ల/వస్త్ర దాన కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో కామినేని ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కు చెందిన వైద్య మరియు దంత విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. ఎన్ఎమ్ఓ రాష్ట్ర బృందం మార్గదర్శకత్వంలో జరిగిన శీతాకాల వైద్య వస్త్ర దాన కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు డా. ఏ.జి. శంకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. సురేంద్రబాబు గుండ్లూరు, విద్యార్థి ప్రముఖులు డా. టి. సాయిదీప్, డా. అశోక్ దేవ్. వై, డా. అ ఖిల.వి లు దిశానిర్దేశం చేశారు. నార్కట్‌పల్లి ఎన్ఎమ్ఓ యూనిట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని డా. రత్న బాలరాజు, డా. అశోక్ దేవ్. వై, డా. పవన్ అఖిలేష్.వి లు సమర్థవంతంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా



ఎన్ఎమ్ఓ తెలంగాణకు చెందిన వైద్య, దంత విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ వంతు సేవను అందించారు. విద్యార్థులు స్వయంగా సేకరించిన మరియు స్పాన్సర్ చేసిన దుప్పట్లు, స్వెటర్లు, దుస్తులను శీతాకాల తీవ్రతను ఎదుర్కొంటున్న 100 మందికిపైగా నిరాశ్రయులకు పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమం నార్కట్‌పల్లి, నల్గొండ, చిట్యాల పరిసర ప్రాంతాలలో నివసిస్తున్న రోడ్డుపై జీవించే నిరు పేదలకు ఎంతో ఊరటనిచ్చింది. ఈ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల గుర్తింపు సమయంలో ఇటీవల పట్టణ కేంద్రంలో ఇల్లు పూర్తిగా దగ్ధమై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఒక పేద కుటుంబాన్ని గుర్తించి, వారి దుస్థితిని తెలుసుకున్న వెంటనే, ఎన్ఎమ్ఓ సభ్యులు వారికి అవసరమైన దుస్తులు మరియు దుప్పట్లు అందజేశారు. అదేవిధంగా మానవతా హృదయంతో స్పందించిన డా. అశోక్ దేవ్. వై ఆకుటుంబం తాత్కాలికంగా ఈ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు తన వ్యక్తిగత వంతుగా ఆర్థిక సహాయాన్ని అందించి ఆదర్శంగా నిలిచారు. ఈ సంఘటన ద్వారా ఎన్ఎమ్ఓ సేవా కార్యక్రమానికి మరింత మానవీయ స్పర్శ చేకూరిందని, సమాజంలో అవసరమైన సమయంలో ముందుకొచ్చి సహాయం చేయడమే నిజమైన సేవాభావమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి డా. ఎం.ఎం.వి. ప్రసాద శర్మ ఆశీస్సులు లభించడంతో పాటు, విద్యార్థుల్లో సేవాభావం, సామాజిక బాధ్యత మరింత బలపడిందని నిర్వాహకులు తెలిపారు. సమాజానికి సేవ చేయడమే వైద్య విద్యార్థుల ప్రధాన లక్ష్యమని ఈ కార్యక్రమం మరోసారి చాటిచెప్పిందని పలువురు అభిప్రాయపడ్డారు.

## ప్రిన్సిపాల్ గా ఆచార్య కొప్పుల అంజిరెడ్డి

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 01**



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ గా ఇటీవల నియమింపబడిన ఆచార్య కొప్పుల అంజి రెడ్డి గురువారం బాధ్యతలను స్వీకరించారు. ఆర్ట్స్ మరియు సోషల్ సైన్సెస్ డీన్ గా వ్యవహరిస్తున్న ఆచార్య అంజిరెడ్డి ఇకనుండి ప్రిన్సిపల్ గానూ సేవలు అందించనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాఖల మధ్య సమన్వయంతో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. సామాజిక అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ నాణ్యమైన పరిశోధనలు ఆర్ట్స్ కళాశాల ద్వారా వెలువడి న్యాక్ ఖఏఖ ర్యాంక్ సాధనకు దోహదపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆచార్య శ్రీనివాస్, ఆచార్య విజయబాబు , నరసింహ, డా శ్యాం సుందర్, రవీందర్ రెడ్డి, డా ఆనంద్ తదితర అధ్యాపకులు పాల్గొని అభినందనలు తెలిపారు.

## గ్రామ అభివృద్ధికి కృషి చేయండి



**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 01**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షల మేరకు రాష్ట్రంలో అమలు చేస్తున్న అన్ని ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ అందజేస్తూ గ్రామాల అభివృద్ధికి సర్పంచ్లు మరియు పాలకమండలి సభ్యులు కృషి చేయాలని పిలుపునిచ్చారు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం. గురువారం మండలంలోని జువ్విగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్గా గెలుపొందిన చింతా అనిల్, పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకారం మహోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని నూతనంగా బాధ్యతలు చేపట్టిన పాలకవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.

## మంత్రి కోమటిరెడ్డిని కలిసిన మాజీ జెడ్పిటిసి

**కట్టంగూర్, జనవరి 1, ప్రభాతవార్త,**



తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని నూతన సంవత్సర సందర్భంగా కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి సుంకరబోయిన నర్సింహ యాదవ్ గురువారం మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన వారిలో కట్టంగూర్ పిఏసిఎస్ మాజీ చైర్మన్ చెవుగోని సాయిలుగౌడ్ తదితరులు ఉన్నారు.

## గుత్తాకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**చిట్యాల రూరల్, జనవరి 01, ప్రభాతవార్త :**

ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గురువారం మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. సుఖేందర్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పల్లపు బుద్ధుడు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చెరుకు సైదులు, ఉరుమడ్ల మాజీ ఉపసర్పంచ్ ఉయ్యాల లింగయ్య గౌడ్, వార్డు సభ్యులు జన్నపాల శ్రీను, మేడబోయిన స్వాతి శ్రీనివాస్ యాదవ్, నాయకులు పోలగోని నరసింహ గౌడ్, పోలగోని నరేష్ కుమార్ గౌడ్, డాక్టర్ పోలగోని రాజేష్ గౌడ్, గుత్తా రవీందర్ రెడ్డి, పల్లపు రామకృష్ణ, యువజన నాయకులు జన్నపాల రాము, పెండల ప్రభు కుమార్, పోలగోని దేవిశ్రీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేముల ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**చిట్యాల రూరల్, జనవరి 01, ప్రభాతవార్త**

ఎమ్మెల్యే వేముల వీరేశంను చిట్యాల మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గురువారం నకిరేకల్ లోని ఎమ్మెల్యే నివాసంలో ఆయనను కలిసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందచేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వేముల మాట్లాడుతూ నిర్దిష్ట లక్ష్యాలను రూపొందించుకుని తమ ఆశయ సాధనకై ముందుకు సాగాలని సూచించారు. 2026 సంవత్సరంలో సరికొత్త ఆశలు, ఆశయాలు నెరవేరే సంవత్సరంగా మారాలని, నియోజకవర్గ ప్రజలు మరింత సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి నర్సింహ గౌడ్, పల్లపు బుద్ధుడు, వెలిమినేడు ఉపసర్పంచ్ అంతటి స్వప్న సత్తయ్య గౌడ్, సింగిల్విండో మాజీ వైస్ చైర్మన్ చీమల వీరేశం, కార్యదర్శి తాటికొండ సత్యనారాయణ, అంతటి రాజు గౌడ్, బద్దం మల్లేష్ గౌడ్, ఉరుమడ్ల మాజీ ఉపసర్పంచ్ ఉయ్యాల లింగయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, వార్డు సభ్యులు జనపాల శ్రీను, మేడబోయిన స్వాతి శ్రీను, గుత్తా రవీందర్ రెడ్డి, దుబ్బ గోపాల్, జనపాల రాము, పల్లపు రామకృష్ణ ఉన్నారు.

## ఆర్ఎంపీ చిట్టిపోలు రాజశేఖర్ జన్మదిన వేడుకలు

**చిట్యాల రూరల్, జనవరి 01, ప్రభాతవార్త**

:చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన సుశ్రుత గ్రామీణ వైద్యుడు (ఆర్ఎంపీ) చిట్టిపోలు రాజశేఖర్ జన్మదినం సందర్భంగా గురువారం ఆగ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు బొడిగె అంజయ్య గౌడ్ ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లుతూ గ్రామ ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. అంతకుముందు వారు స్థానిక శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

భువనగిరి పట్టణంలోని శబరి నగర్‌లో గల శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు దేవాలయ చైర్మన్ అయిత రాములు, అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు ఆధ్వర్యం వహించారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు నరేందర్ శర్మ కరకమలములచే ఉదయం గణపతి హోమం నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అయ్యప్ప స్వామి భక్తుల స్వహస్తాలచే అఖండ నెయ్యాభిషేకం భక్తిశ్రద్ధలతో జరిపారు. అనంతరం మహా పడిపూజ నిర్వహించగా, సుమారు





150 మంది అయ్యప్ప స్వాములకు మరియు 550 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి దిండి సత్యం, ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస్, చింత రవీంద్ర, చీకటి మల్ల రాములు, మంచాల రూషికేష్, పోకల సోమన్న, సుగ్గుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కొలువుదీరిన కొత్త సర్పంచులు

### కొత్త ఉత్సవంలో పాలకవర్గం చెక్ పవర్ ఆలస్యం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

గ్రామ పంచాయతీల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు కొలువుదీరినా, వాస్తవ పాలన మాత్రం ముందుకు కదలడం లేదు. ప్రమాణ స్వీకారాల ఉత్సవాలు, పూలమాలలు, అభినందనల మధ్య గ్రామ పాలకవర్గాలు బాధ్యతలు చేపట్టినా, అధికారాలు చేతికిరాకుండానే నెలలు గడుస్తున్నాయి. ముఖ్యంగా చెక్ పవర్ ఆలస్యం గ్రామ పాలనకు ప్రధాన అడ్డంకిగా మారింది.

### జాయింట్ చెక్ పవర్‌పై స్పష్టత ఉన్నా అమలెక్క?.

.ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో సర్పంచ్,ఉపసర్పంచ్‌లకు జాయింట్ చెక్ పవర్ ఉంటుందని స్పష్టంగా పేర్కొంది. అయినా క్షేత్రస్థాయిలో బ్యాంకులు, అధికారులు అదనపు అనుమతులు, పాత రికార్డులు అంటూ కాలయాపన చేస్తున్నారని సర్పంచులు ఆరోపిస్తున్నారు. కొన్ని మండలాల్లో ఇంకా సంతకాల నమోదు పూర్తి కాలేదని, మరికొన్ని చోట్ల "పై నుంచి మార్గదర్శకాలు రావాలిఅంటూ పనులు నిలిచిపోయినట్లు సమాచారం

### పెండింగ్ బిల్లుల భారం .

.గత పాలకవర్గం కాలంలో చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులు పెద్ద ఎత్తున పెండింగ్‌లో ఉన్నాయి.పారిశుద్ధ్య కార్మికుల వేతనాలువీధిదీపాల నిర్వహణ ఖర్చులుతాగునీటి మోటార్ల విద్యుత్ బిల్లులు,కాంట్రాక్టర్ల చెల్లింపులువీటన్నింటికీ నిధులు విడుదల కాకపోవడంతో గ్రామాల్లో కనీస పనులూ ఆగిపోయాయి. డబ్బులు లేక చెక్కులు రాయలేని పరిస్థితిలో ప్రజలకు ఎలా సమాధానం చెప్పాలి?" అని నూతన సర్పంచులు ప్రశ్నిస్తున్నారు.

### కార్యాలయాల్లో మౌలిక వసతుల లేమి.

.చాలా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో కూర్చోవడానికి కుర్చీలు కూడా లేని పరిస్థితి నెలకొంది. టేబుళ్లు, ఫ్యాన్లు, అల్మారాలు, రికార్డుల భద్రత వంటి కనీస సదుపాయాలే కొరవడినట్లు తెలుస్తోంది. ప్రజల సమస్యలు వినేందుకు వచ్చే పాలకవర్గ సభ్యులు నేలపై కూర్చునే దృశ్యాలు కూడా కనిపిస్తున్నాయి.

### గౌరవం నిలుపుకోవడానికే పోరాటం..

.గ్రామంలో పాలకవర్గం ప్రతిష్ఠ దెబ్బతినకూడదనే ఉద్దేశంతో కొందరు నూతన సర్పంచులు వ్యక్తిగతంగా అప్పులు తీసుకొని చెత్త తొలగింపు, చిన్న మరమ్మత్తులు, అత్యవసర పనులు చేయిస్తున్నారని సమాచారం. "ఇది తాత్కాలిక పరిష్కారమే, ఇలా ఎంతకాలం భారం మోయగలం?" అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో 17 82 గ్రామపంచాయతీలకు గాను 1779 గ్రామపంచాయతీల్లో ఇటీవల ఎన్నికలు జరిగాయి .యాదాద్రి భువనగిరి జిల్లాలో 427, సూర్యాపేట జిల్లాలో 486, నల్గొండ జిల్లాలో 866 గ్రామపంచాయతీలో ఎన్నికలు జరిగి నూతన పాలకవర్గాలు కొలువుదిరాయి.

### ప్రజల్లో అసంతృప్తి...

కొత్త సర్పంచులు వచ్చారు కానీ మార్పు లేదన్న అభిప్రాయం గ్రామాల్లో మొదలైంది. అధికారాలు చేతికిరాకుండా పాలన జరగడం వల్లే అభివృద్ధి కనిపించడం లేదని గ్రామ పెద్దలు భావిస్తున్నారు. దీనివల్ల పాలకవర్గాలపై ప్రజల్లో నమ్మకం తగ్గే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.గ్రామ పాలన సజావుగా సాగాలంటేజాయింట్ చెక్ పవర్‌ను తక్షణమే అమలు చేయాలి,పెండింగ్ నిధుల విడుదలకు ప్రత్యేక ఉత్తర్వులు ఇవ్వాలని,బ్యాంకులు, అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసిగ్రామ పంచాయతీ కార్యాలయాలకు కనీస మౌలిక వసతులు కల్పించాలిలేనిపక్షంలో నూతన పాలకవర్గాలు పేరుకే పరిమితమై, గ్రామీణ అభివృద్ధి కాగితాలకే పరిమితమయ్యే ప్రమాదం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.మొత్తానికి, ఉత్సవాలతో మొదలైన నూతన పాలనకు అధికారాలే బ్రేకులు వేసినట్లయ్యింది. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని సమస్యలకు పరిష్కారం చూపాల్సిన అవసరం అత్యవసరంగా కనిపిస్తోంది.

# రాష్ట్ర ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**



: గురువారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని జిల్లా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం.హనుమంత రావు మర్యాదపూర్వకంగా ఆయన ఛాంబర్‌లో కలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలు, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో మరింత సమర్థవంతంగా అమలు చేయడంపై స్వల్పంగా చర్చ జరిగినట్లు సమాచారం. ముఖ్యమంత్రి జిల్లా యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉండి పారదర్శకంగా పనిచేయాలని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు సూచించినట్లు తెలిసింది. అనంతరం జిల్లా కలెక్టర్ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ని మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధిలో ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో సహకరించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని తెలియజేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు ని కూడా జిల్లా కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర పరిపాలనను మరింత బలోపేతం చేయడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి సూచించినట్లు సమాచారం. ఈ సమావేశాలు నూతన సంవత్సర ఆరంభంలో రాష్ట్ర పరిపాలనలో ఉత్సాహాన్ని, సమన్వయాన్ని ప్రతిబింబించాయని అధికారులు పేర్కొన్నారు.



## భువనగిరి వార్త

# ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసిన పాలకవర్గం

**బీబీనగర్, జనవరి 1 ప్రభాతవార్త**

:బీబీనగర్ నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం గురువారం నూతన సంవత్సరం సందర్భంగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని కలసి నూతన సంవత్సరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి నరేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు సురుకంటి సతి రెడ్డి, బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ ఉప్పసర్పంచ్ గోలి నర్సింహా రెడ్డి, వార్డు సభ్యులు కాసుల వరలక్ష్మి మహేష్ గౌడ్,కట్ట వినోద్, సోమ శివ, నెల్లుట్ల శ్రీశైలం, బుర్రి సుదర్శన్, యూత్ కాంగ్రెస్ నాయకులు పంజాల సదానంద్ గౌడ్, ఉప్పాలంచి శ్రీకాంత్, పంజాల వేణు, కాసుల సాయి,పొట్ట శరత్, గోలంకొండ శ్యామ్, ఎండి జంగీర్ ఆకుల భారత్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 3న మండల సర్పంచ్ ఉప సర్పంచ్ లకు సన్మానం

**బీబీనగర్ జనవరి 1 ప్రభాతవార్త:**

బీబీనగర్ మండల పరిధిలోని సర్పంచ్, ఉప సర్పంచ్ లకు ఈనెల 3న మండల వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షులు కాసుల సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటన లో తెలిపారు. మండల పరిధిలోని సర్పంచ్, ఉప సర్పంచ్ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా కోరారు.

# ఓటరు జాబితా పై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి

**భువనగిరి రూరల్ జనవరి 1 ప్రభాతవార్త :**



ఓటర్ జాబితాపై అభ్యంతరాలు ఉంటే అధికారులకు సంప్రదించాలని భువనగిరి మున్సిపల్ కమిషనర్ రామలింగం తెలిపారు. మునిసిపల్ ఎన్నికల దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు భువనగిరి పురపాలక సంఘంలోని 35 వార్డులకు సంబంధించి తొలగించిన ఓటరు జాబితాను సంబంధిత కార్యాలయం లో ప్రచురించడం జరిగిందని ఇట్టి జాబితాపై అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారులకు వ్రాతపూర్వకంగా తెలియజేసి సరి చేసుకోవాలని గురువారం స్థానిక మున్సిపల్ కమిషనర్ రామలింగం ఒక ప్రకటనలు తెలిపారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**తుంగతుర్తి . జనవరి 1. ప్రభాత వా**




మండల ప్రజలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. నూతన సంవత్సర సందర్భంగా గ్రామాలలో మహిళలు తమ ఇండ్ల ముందు రంగు రంగుల ముగ్గులను వేశారు. చిన్నారులు పతంగులను వెగుర వేశారు.

## పులిమేడు ఆశ్రమంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**మిర్యాలగూడ, జనవరి 1 ప్రభాతవార్త**

పట్టణం లోని పులిమేడు ఆశ్రమంలో గురువారం జరిగిన అయ్యప్ప స్వామి మహాపడి పూజలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నూతన సంవత్సర క్యాలండర్ ని ఆవిష్కరించి మాట్లాడారు. రెడ్డి కాలనీలో గడప గడపకు తిరుపతి శ్రీవారి లడ్డు ప్రసాదం పంపిణీ చేస్తున్న ఆశ్రమం స్వాములను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు దేశి రెడ్డి శేఖర్ రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి, 25 వ వార్డు ఇంచార్జ్



గోదాల జానకి రామ్ రెడ్డి, అయ్యప్ప స్వాములు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**మిర్యాలగూడ, జనవరి1 ప్రభాతవార్త:.**

సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతి కొరకు ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న ప్రజా పాలన ప్రజా సంక్షేమానికి దోహదపడుతుందని మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు అన్నారు. గురువారం ఆంగ్ల నూతన సంవత్సర ప్రారంభం సందర్భంగా మిర్యాలగూడ మండలం కాల్వపల్లి లో వరి నాట్లు వేసే కూలీల మధ్య కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు రాజ్య స్థాపనలో భాగంగా రైతుల సంక్షేమమే ప్రధాన ఎజెండగా రైతులు, రైతు కూలీల సంక్షేమ కొరకు నాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలన నుండి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వరకు పనిచేస్తుందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు సంక్షేమ ఫలాలు అభివృద్ధి పథకాలకు కొనసాగించేందుకు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ),



ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ల ఆధ్వర్యంలో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపడతారన్నారు. రాజకీయాలకు అతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకున్న లబ్ధిదారులు ప్రచారకర్తలుగా పని చేసి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో కాల్వపల్లి తండ సర్పంచ్ ధీరావత్ అంజలిలింగా నాయక్, మాజీ సర్పంచ్ జంగిలి లింగయ్య యాదవ్, కాల్వ పల్లి తండా ఉపసర్పంచ్ సిరిసాల సాలయ్య, నాయకులు మల్సూర్, కృష్ణ, అశోక్, శ్రీను, రాములమ్మ, వెంకటమ్మ,రాజమ్మ, సోమయ్య, గణేష్ తదితరులున్నారు.

## గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**మిర్యాలగూడ, జనవరి 1 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ గా నియామకమైన శాసన మండలి సభ్యులు,మాజీ డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ ను బంజారా ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్, ఎంఎల్సి శంకర్ నాయక్ మాట్లాడుతూ గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.గిరిజన తెగలోని అన్ని వర్గాల ప్రజల సమస్యలను తెలుసుకొని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకవెళ్లి పరిష్కరించేందుకు తన వంతు పాటుపడతానన్నారు. బంజారా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను శాసన మండలిలో చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చొరవ తీసుకుంటానని హామీనిచ్చారు.అనంతరం 2026 సంవత్సరం కేక్ ను కట్



చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సైదా నాయక్,లక్ష్మణ్ నాయక్,రవి నాయక్,వెంకన్న నాయక్,మాజీ మండల విద్యాధికారి బాలాజీ నాయక్,ప్రధానోపాధ్యాయులు ధర్మ నాయక్,గోపి నాయక్,బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్,మక్లా నాయక్,నెహ్రూ నాయక్,శ్రీనివాస్ రావు నయ,కృష్ణకాంత్,సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు సేవాభావాన్ని కలిగి ఉండాలి

**సూర్యాపేట టౌన్, జనవరి 01, ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రానికి చెందిన ట్రాన్స్ పోర్ట్ ఏజెన్సీ నిర్వాహకులు, వ్యాపారవేత్త కోసూరి సందీప్ పుట్టినరోజు సందర్భంగా గురువారం కొత్త బస్టాండ్ ఫ్లై ఓవర్ వద్ద కోసూరి బాలయ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాన్స్ పోర్ట్ ఏజెన్సీ నిర్వాహకులు కోసూరి సందీప్ పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలలో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు పుట్టినరోజు, పెళ్లిరోజు వంటి వేడుకల సందర్భంగా సేవా కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు.తోటి వారికి సహాయం అందిస్తూ ఆదుకోవాలని పేర్కొన్నారు. అన్ని దానాలలో అన్నదానం గొప్పదని అన్నారు.



ఈ కార్యక్రమంలో కోసూరి సైదులు, కరుణ, షేక్ దస్తగిరి, షేక్ సైదులు పాషా, రూపేందర్, గడ్డం పృధ్వీ,బత్తుల సాయి, దయాకర్,మున్వీర్ తదితరులు పాల్గొన్నారు.

## బహుజనుల చైతన్యంతోనే రాజ్యాధికారం

**టిఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్**

**సూర్యాపేట టౌన్, జనవరి 01, ప్రభాతవార్త:**

బహుజనుల చైతన్యంతోనే రాజ్యాధికారం దక్కుతుందని మేమెంతో మాకంత వాటా దక్కేంతవరకు పోరాటం చేస్తామని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలో టిఆర్పీ పార్టీ కార్యాలయం లో నూతన సంవత్సర సందర్భంగా గురువారం జిల్లా అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. ఎస్సీ , ఎస్టీ ,బి సి, మైనార్టీ వర్గాల అందరికీ ఈ ఏడాది అంతా శుభాలు కలగాలని, ఏడు దశాబ్దాలకు పైగా సింహభాగం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల వర్గాల ప్రజలను అగ్రకులాలు పావులుగా వాడుకోవడం వలన బహుజనులు అధికారానికి దూరమయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు. మెజార్టీ ప్రజలకు రాజ్యాధికారంలో వాటా దక్కాలని బీసీల పక్షపాతి టిఆర్పీ రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న నాయకత్వంలో పార్టీ ఏర్పాటు చేసి 100 రోజులు పూర్తయిందని ఎన్నో గొప్ప విజయాలు సాధించామని అన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ప్రతి ఏడాది 20 కోట్ల రూపాయలు బడ్జెట్ ప్రవేశపెడతామని ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని తెలిపారు. బీసీల ఆత్మగౌరవాన్ని



కాపాడాలని కృతనిశ్చయంతో తీన్మార్ మల్లన్న పనిచేస్తున్నాడని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 అసెంబ్లీ స్థానాలు, రెండు పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేసి గెలుపొందేలా టీఆర్పీ వ్యూహ రచన చేస్తుందని చెప్పారు. రాబోయే రోజుల్లో బహుజ న కులాల కు ఫలాలు దక్కేలా రాజ్యాధికారం దిశగా అగ్రకులాలకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్పీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ గౌడ్, జిల్లా అధ్యక్షుడు మామిడి అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరాజు, పెన్ పహాడ్ మండల అధ్యక్షులు ఆవుల అంజయ్య యాదవ్,కోల కరుణాకర్, లింగాల సైదులు, జానకి రాములు, మల్లేష్, వర్రె కవిత,మీర్ పర్వీన్,బాల్మీకి దీపమాల, సంజన,బొమ్మగాని సైదులు, కుంభం వెంకన్న యాదవ్, వాల్లాల వెంకట్ యాదవ్, చింతకాయల జానయ్య యాదవ్, మల్లేష్ యాదవ్, కలగాని వెంకన్న ఎండీ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు




## నియోజకవర్గ ప్రజలకి నూతన సంవత్సర శుభాకాంక్షలు

**మిర్యాలగూడ, జనవరి 1 ప్రభాతవార్త**



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ ప్రజలకు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి గురువారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్ ని మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెం సర్పంచ్ అందుగుల వెంకటయ్య, ఉప సర్పంచ్ పేలపోలు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ జిందా, మాజీ ఎంపిటిసి వంకాయలపాటి రత్నకుమారిచలపతిరావు, పేలపోలు సైదయ్య, చిన్నపిచయ్య, తాలూరి సత్యనారాయణ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రతి ఒక్కరు సేవాగుణం కలిగి ఉండాలి

**మాడుగులపల్లి, జనవరి 01ప్రభాత వార్త**



తెలుగు బాప్టిస్ట్ చర్చ్ కల్వల పాలెం గ్రామం లో,నూతన సంవత్సర ఆరాధన వేడుకలలో భాగంగా బుధవారం, సంఘ కాపరి నకిరేకంటి హరిబాబు చేతుల మీదుగా, గ్రామ మహిళలకు, వృద్ధులకు, చీరలను, దుప్పట్లను పంపిణి చేశారు.ప్రతి సంవత్సరం, క్రిస్మస్, నూతన సంవత్సరం ఆరాధన రోజు,మహిళలకు, వృద్దులకు నూతన వస్త్రాలు, దుప్పట్లను పంపిణి చేయుటకు ముందుకు వస్తున్న యువతకు, సంఘస్థుతులకు,సంఘ కాపరి పాస్టర్ హరిబాబు.ప్రత్యేక కృతజ్ఞతలు,అభినందనలు తెలిపారు.

## మున్సిపాలిటీ నూతన ఓటర్ లిస్ట్ విడుదల

**చౌటుప్పల్, జనవరి 1 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 20 వార్డులకు సంబంధించి నూతన ఓటర్ లిస్టును మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకటరామిరెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గతంలో కంటే ఈసారి ఓటర్ల సంఖ్య పెరిగినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు శ్రీధర్ రెడ్డి, అంజయ్య, చారి, రేణుకుమార్, మల్లికార్జున్, వెంకటేష్ వంశీ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఉత్సాహంగా నూతన సంవత్సర సంబరాలు

**నేరేడుచర్ల జనవరి 1 ప్రభాత వార్త**

నేరేడుచర్ల పట్టణము, మండలంలో నూతన సంవత్సర వేడుకలను అత్యంత ఉత్సాహంగా ఉల్లాసంగా జరుపుకున్నారు, చిన్న పెద్ద కుల



మతాలకు అతీతంగా అన్ని వర్గాల వారు బుధవారం అర్ధరాత్రి వరకు విందులు వినోదాలు జరుపుకొని రాత్రి 12 గంటల సమయం నుండి మిత్రులకు బంధువులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు, మహిళలు గృహాల ముందు రంగు రంగుల రంగవల్లులను వేశారు,గురువారం స్థానిక అన్ని దేవాలయాలలో నూతన సంవత్సర సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపారు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు అధికారులు ప్రజలకు కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఫోటో రైట్ అప్ 1 జనవరి 1నూతన సంవత్సర సందర్భంగా నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

## వాసవి క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**నేరేడుచర్ల జనవరి 1 ప్రభాతవార్త**

నేరేడుచర్ల వాసవి క్లబ్ సభ్యులు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, వాసవి క్లబ్ అధ్యక్షుడిగా నీలా రామ్మూర్తి, ప్రధాన కార్యదర్శిగా చెరుకు రాము, కోశాధికారిగా చారు గుండ్ల







వెంకటేశ్వర్లు లు ఎన్నికయ్యారు, ఎన్నికైన వారికి నియామక పత్రాలను అందజేశారు, ఈ సందర్భంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ వాసవి క్లబ్ ద్వారా నిరుపేదలకు సేవలందించడానికి కృషి చేస్తామని, క్లబ్ నిర్దేశించిన కార్యక్రమాలను సక్రమంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు, ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి నూనె కిషోర్, రీజనల్ చైర్మన్ లకుమారపు పాండురంగయ్య, పిఆర్ఓ ఉప్పల విద్యాసాగర్, జోన్ చైర్మన్ గట్టు రమేష్, మాజీ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, మాజీ జిల్లా ఇన్ చార్జీలు రాచకొండ శ్రీనివాసరావు, కందిబండ శ్రీనివాసరావు, వీరవల్లి శ్రీలత, కందిబండ వాసంతి, మాజీ అధ్యక్షుడు ఊటుకూరి నటరాజ్, మాజీ కోశాధికారి ఉప్పల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## నిరుపేదలకు స్వెటర్ల పంపిణీ

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 1, ప్రభాతవార్త :**

సాయిబాబా మందిరం వద్ద పేదలకు సాయి సమాజం ఆధ్వర్యంలో దాతలు జూలకంటి ఉపేందర్ మమత, త్రిపురమల్ల సాయికిరణ్ అనూష



దంపతుల ఆర్థిక సహకారంతో పదివేలు విలువ చేసే స్వెటర్స్ ను నిరుపేదలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పేదలకు చలి కాలంలో రక్షణ కోసం స్వెటర్స్ ను దాతలు అందజేయడం అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా మందిర అధ్యక్షులు త్రిపురమల్ల అంజయ్య, తోడుపు నూరు శేఖర్, బాచిమంచి కొండ య్య, ఆకుల.రాము, చప్పిడి బిక్షం, పెండ్యాల నాని తదితరులు పాల్గొన్నారు

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 1, ప్రభాతవార్త :**

హుజూర్ నగర్ నియోజక వర్గ కేంద్రంలోని మంత్రి ఉత్తమ్ కుమా ర్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకు లు నూతన సంవత్సరం సంద ర్భంగా గురువారం కేక్ కట్ చేసి పంచిపెట్టి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించా రు.ఈ కొత్త సంవత్సరం ప్రజలం దరికీ మంచి జరగాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అంది వారి జీవితాల్లో వెలుగు నిండి సుఖ సంతోషాలు కలగాల ని కోరుకుంటున్నామన్నారు. మంత్రి ఉత్తమ్ కృషి సహకారం తో హుజూర్ నగర్ నియోజక వర్గం అభివృద్ధిలో సంక్షేమంలో మరింత ముందుకు వెళ్లాలని, రైతులకు మంచి పంటలు పండా లని యువతకు ఉపాధి అవకా శాలు మెరుగుపడాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షు డు తన్నీరు మల్లికార్జున్ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గెల్లి రవి, నాయకులు అజీజ్ పాషా, ముషం సత్యనారాయణ, ఎంఎ అబ్దుల్ మజీద్, సమ్మెట సుబ్బరాజు,బొడ్డు గోవింద రావు, కొలపూడి యోహాను, గంజి శివ, కోల మట్టయ్య, బెల్లంకొండ వెంక ట్ నారాయణ, జింజిరాల సైదులు, బెల్లంకొండ శ్రీనివాస్ గౌడ్, సతీష్, ఎడ్ల విజయ్, ఉప్పల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, కస్తాల దిల్, యూసుఫ్, గణేష్ ఎల్లయ్య, తదితరులు పాల్గొ న్నారు






## శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**హుజూర్ నగర్ రూరల్, జనవరి 1,**

ప్రభాతవార్త మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ నల్లకట్ట సంతాన కామేశ్వరి సమేత శంభులింగేశ్వర స్వామి దేవస్థానం నూతన



సంవత్సర క్యాలెండర్ ను గురువారం బూరుగడ్డ మాచవరం గ్రామ సర్పంచ్ యరగాని రాధా నాగరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వామి వారి దయతో పంటలు బాగా పండి రైతులు సంతోషంగా ఉండాలని ఆకాంక్షి ంచారు. భక్తుల కోరిన కోరికలు తీర్చే శ్రీ నల్లకట్ట సంతాన కామేశ్వరి సమేత శంభులింగేశ్వర స్వామి వారి నూతన క్యాలెండర్ ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం నాగయ్య, శివాలయ చైర్మన్ చిమట సైదులు , అర్చకులు గుంటుపల్లి రవీంద్ర శర్మ ,సుకేష్ శర్మ , గ్రామ కార్యదర్శి పద్మ ,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ఓటర్ల జాబితా ప్రదర్శన

### 5 లోగా అభ్యంతరాలు ఉంటే తెలపండి

**నేరేడుచర్ల జనవరి 1 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మున్సిపల్ ఓటర్ జాబితాలను గురువారం మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరేడుచర్ల పురపాలక సంఘ పరిదిలోని 1 నుండి 15 వార్డులకు సంబందించిన పోలింగ్ స్టేషన్ల వారీగా, వార్డుల వారిగా ఓటర్ల జాబితా తయారు చేసి నేరేడుచర్ల పురపాలక సంఘ కార్యాలయములో 01.01.2026 న ప్రజల పరిశీలనార్థం అందుబాటులో ఉంచుతామన్నారు. 1 నుండి 15 వార్డులకు సంబందించిన ఓటర్ల జాబితా పై ఎవరికైనా ఆక్షేపణలు ఉన్నట్లయితే లేదా ఎవరికైనా తగు విదముగా గుర్తించ లేదని అనుకుంటే వారు తేదీ: 01.01.2026 నుండి 05.01.2026 వరకు లిఖిత పూర్వకముగా మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవా లన్నారు. తదనంతరం పోలింగ్ స్టేషన్ల వారీగా, వార్డుల వారీగా ఓటర్ల తుది జాబితా 10.01.2026 తేదీన ప్రచురించడం జరుగుతుందని తెలిపారు.



## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

**నేరేడుచర్లజనవరి 1 ప్రభాతవా**

నేరేడుచర్ల లోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం పట్టణ మండల కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు, ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అరి బండి సురేష్ బాబు, మాజీడిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మండల పట్టణ ప్రధాన కార్యదర్శులు ఎల్లబోయిన లింగయ్య ,చిత్తలూరు పెద్ద సైదులు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మాజీ ఎంపీపీ చెన్న బోయినసైదులు, మాజీ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుర్రం మార్కండేయ, మాజీ సర్పంచ్ నన్నేపంగా లక్ష్మి, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు తుమ్మలూరు సైదిరెడ్డి, సుదర్శన్, కొణతం చిన్న లచ్చిరెడ్డి, జంపాల వెంకన్న, నాగండ్ల వెంకటేశ్వరరావు ,నారపరాజు రాము, కట్టా వెంకటరెడ్డి, ఇంజమూర్ రాములు, సులువ యాదగిరి, కుంకు చిన్నయ్య, పోరెడ్డి సోమిరెడ్డి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు



## ఆలేరు ముసాయిదా ఓటర్ల జాబితా విడుద ల




**ఆలేరు, జనవరి 1, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్ మేరకు ఆలేరు పురపాలక సంఘానికి సంబంధించిన 2వ సాధారణ పురపాలక ఎన్నికల ప్రక్రియలో భాగంగా, ఆలేరు పురపాలక సంఘంలోని 12 వార్డుల ముసాయిదా ఓటర్ల జాబితాను కమీషనర్ బి శ్రీనివాస్ విడుదల చేశారు. ఈ ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రజల పరిశీలనార్థం ఆలేరు పురపాలక సంఘ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయాల నోటీసు బోర్డులపై ఉంచినట్లు తెలిపారు. ముసాయిదా ఓటర్ల జాబితాలోని పేర్లు, చిరునామాలు లేదా ఇతర వివరాలపై అభ్యంతరాలు, సవరణలు ఉన్నట్లయితే, సంబంధిత ఆధారాలతో ఆలేరు పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనర్ కి నిర్ణీత గడువులోగా తెలియజేయాలని అధికారులు సూచించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ ఓటు వివరాలను పరిశీలించుకోవాలని కోరారు.

## సీఎంను కలిసిన ఉపేందర్ రెడ్డి

**ఆలేరు, జనవరి 1, ప్రభాతవార్త :**



ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి గురువారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డిని మర్యాద పూ ర్వకంగా కలిసి నూతన సంవ త్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని, ముఖ్యంగా ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం మరింత ప్రాధాన్యం ఇస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## రైతుపై కర్ర, కొడవలితో దాడి, గాయాలు

**రాజాపేట, జనవరి1 ప్రభాతవార్త**



భూమి పంచాయతీ మనసులో పెట్టుకుని పైపులను దగ్గం వీడియో తీస్తుంటే దాడిచేసిన సంఘటన గురువారం జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని దూదివెంకటపూర్ గ్రామానికి చెందిన నక్కిర్తి శ్రీకాంత్ బావి దగ్గర ఉన్న పైపులను నక్కిర్తి సిద్దులు, నక్కిర్తి సంపత్ లు దగ్ధం చేస్తుండగా నక్కిర్త శ్రీకాంత్ ఫోన్ లో వీడియో తీస్తుండగా నక్కిర్తి సిద్దులు కర్రతో వీపు మీద దాడిచేశాడని, నక్కిర్తి సంపత్ కొడవలి తో మొహం మీద, ఎడమ భుజం మీద కొట్టగా రక్త గాయా లయ్యాయని ఫిర్యాదులో పేర్కొన్నారు . ఆ వ్యక్తులతో ప్రాణ భయం ఉందని నక్కిర్తి శ్రీకాంత్ స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. స్టేషన్ ఇన్చార్జి ప్రకాష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. గాయపడిన శ్రీకాంత్‌ను వైద్య చికిత్స నిమిత్తం ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. గతంలో ఒప్పందం ప్రకారం పెద్దమనుషుల తీర్మానం మేరకు పను లు నిర్వహిస్తుండగా దాడి చేసి చంపేందుకు ప్రయత్నిస్తున్నారని బాధితుడు ఆరోపించారు

## ఎన్నికల హామీలను నెరవేర్చుతున్న సర్పంచ్ మహేష్ గౌడ్

**చిట్యాల రూరల్, జనవరి 01, ప్రభాతవార్త :**

సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థిగా తనను గెలిపిస్తే గ్రామంలోని సమస్యలను గెలిచిన వెంటనే పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఆయన గెలుపొంది పదవీ ప్రమాణ స్వీకారం చేసిన పది రోజుల్లోనే వాటి అమలుకు చర్యలు చేపడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు. గురువారం తన జన్మదినం సందర్భంగా గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలలో తొలి మూడు హామీల అమలుకు శ్రీకారం చుట్టారు. గురువారం డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి శంకుస్థాపన, గ్రామ శివారులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువు తున్న విద్యార్థుల సౌకర్యార్థం ఉచిత రవాణా సదుపాయం, ఉచిత మంచినీటి సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. ప్రజల మద్దతు, సహకారంతో గ్రామంలో నెలకొన్న ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరించేందుకు తన శాయశక్తులా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉప్పల సైదులు యాదవ్, పాలెం మాధవి మల్లేష్ గౌడ్, ఉప్పల అంజయ్య పాల్గొన్నారు.

## ఉప సర్పంచి నమిల గౌడ్ సాయం



**రాజాపేట, జనవరి 1, ప్రభాతవా**

రాజాపేట గ్రామంలో మరణించిన కోయ మహేందర్, కొత్త ఎల్లమ్మ ల కుటుంబాలకు స్వాతి చికెన్ సెంటర్ రాజాపేట ఉపసర్పంచ్ కేదారి గురువారం 50 కిలోల చొప్పున 100 కిలోల బియ్యం రెండు కుటుంబాల కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు సర్పంచ్ కోయ మధు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, లక్ష్మణ్, శంకర్, బీరప్ప, ప్రవీణ్, ప్రభాకర్, కర్ణాకర్, పుల్లయ్య, ప్రసాద్, రవీందర్, అవినాష్, బాలరాజు, మహేష్, చింటూ, బాబు, మల్లేష్, అంజి, సాయి కుమార్, యాదగిరి, కుమార్, సాయి పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి సాయం చేసిన బిజెపి అధ్యక్షులు



**రాజాపేట జనవరి 1 ప్రభాతవార్త**

రాజాపేట మండలం బొందుగుల గ్రామంలో బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు ముత్యం రాజు ఆధ్వర్యంలో మృతురాలు కుటుంబానికి గురువారం బియ్యం అందజేసి పరామర్శించారు. మర్ల వెంకట మల్లయ్య భార్య మర్ల లక్ష్మి ఇటీవల మృతి చెందగా కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ పెద్దకర్మ సందర్భంగా 50 కిలోల బియ్యం అందిం చి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమం లో మర్ల శ్రీను, ఉప్పరి సిద్దు లు, మర్ల రమేష్, బండ ఆంజనేయులు, బల్ల కనకయ్య, మర్ల సమ్మ య్య, మర్ల ఐల మల్లయ్య, బల్ల కర్ణాకర్, మర్ల సంపత్, పాల్గొన్నారు.

### బీర్లకు ప్రముఖులు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**రాజాపేట జనవరి1 ప్రభాతవార్త**

రాజాపేట మండలంలోని కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికారులు గురువారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ను కలిసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. యాదగిరిగుట్ట లోని బీర్ల నివాస గృహంలో కలిసిన దూది వెంకటాపురం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గొడిశాల నగేష్ చేనేత శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, పాము కుంట గ్రామ సర్పంచ్ రంగ నరేష్ గౌడ్, ఇంజ మహేష్, పాండవుల బసవరాజ్ తదితరులు బీర్లను కలిసి న్యూ ఇయర్ విషెస్ చెప్పిన వారిలో ఉన్నారు. అంతకుముందు బీర్ల ఐలయ్య విన్నపం మేరకు పలువురు వృద్ధులకు పిల్లలకు అవసరమైన వస్తువులను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు.

## సర్పంచ్ అభ్యర్థులు ఎన్నికల ఖర్చుల లెక్కలు సమర్పించాలి

**తుర్కపల్లి, జనవరి 1 ప్రభాతవార్త**

గ్రామపంచాయతీ రెండవ సాధారణ ఎన్నికల్లో భాగంగా తుర్కపల్లి మండలంలో అన్ని గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ అభ్యర్థులుగా పోటీలో నిలిచిన అభ్యర్థులందరూ మూడవ తారీకు రోజున ఎన్నికల ఖర్చుల లెక్కలు సమర్పించాలని ఎంపీడీవో లెంకల గీతారెడ్డి తెలిపారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ 3 వ తేదీన ఎన్నికల వ్యాయ పరిశీలకులు తనిఖీకి వస్తున్నందున సర్పంచిగా పోటీ చేసిన అభ్యర్థులు తమ తమ ఖర్చుల వివరాలు, బ్యాంకు స్టేట్మెంట్ జిరాక్స్ తో పాటు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం5 గంటల వరకు రైతు వేదిక నందు సమర్పించవలసిందిగా కోరారు




## ప్రభుత్వ విప్‌ను కలిసిన కురుమ సంఘం నాయకులు



**ఆలేరు, జనవరి 1, ప్రభాతవార్త:**

నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని గురువారం ఆలేరు కురుమ సంఘం నాయకులు యాదగిరిగుట్టలోని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిద్ధు కన్స్ట్రక్షన్స్ అండ్ డెవలపర్స్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్, డైరీలను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఆలేరు నియోజకవర్గ ప్రజలు నూతన సంవత్సరంలో సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో జీవిస్తూ అన్ని రంగాల్లో విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మెంబర్ ఎగ్గిడి శ్రీశైలం, పెరవు రాములు, శ్రీశైలం, స్వామి, గణేష్, కుక్ల సిద్దులు, నర్సింహులు, బండ పర్వతాలు, మంగ సత్యనారాయణ, నర్సింహులు, బండి నాగయ్య, పిక్క శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన తరం వడ్డెర సంఘం అధ్యక్షుడిగా సాయి కుమార్

**ఆలేరు, జనవరి 1, ప్రభాతవార్త :**



ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన మార్ల సాయి కుమార్ నూతన తరం వడ్డెర సంఘం అధ్యక్షుడిగా, వల్లపు క్రాంతి ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మార్ల సాయి కుమార్ మాట్లాడుతూ, నూతన తరం వడ్డెర సంఘం అభివృద్ధి కోసం అంకితభావంతో కృషి చేస్తానని తెలిపారు. సంఘ బలోపేతం, ఐక్యత కోసం నిరంతరం పని చేస్తానని హామీ ఇచ్చారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సంఘ సభ్యులు నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, ఉపాధ్యక్షులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### అభినందించి ఆశీర్వదించిన ఆలయ అర్చకులు

**రాజాపేట జనవరి 1 ప్రభాతవా**



మండల కేంద్రమైన రాజాపేట లోని మహిమాన్విత అతి పురాతన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం మఠం లో జై శ్రీమన్నారాయణ భక్త బృందం సామూహిక సహస్రనామ పరాయణం గావించారు. ఈ సందర్భంగా ఏకరూప చీరలు ధరించిన భక్త బృందం రెండు గంటల పాటు సామూహిక పారాయణం ఆలయంలో నిర్వహించిన అనంతరం శ్రీ స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఆలయ వంశపారంపర్య అర్చక స్వాములు మహంత్ సత్యనారాయణ దాస్, రామేశ్వర్ దాస్ లు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదము అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బిర్రు భాగ్యలక్ష్మి, రాపాక భాగ్యలక్ష్మి, భోగ లత, పెంట రజిత, చామకూర అరుణ, రంగ లక్ష్మి, అనిత, పరమేశ్వరి, పుష్ప, నంగునూరు జగదాంబ, నాళ్ల పద్మ, బెజుగం రాజేశ్వరి, బెజుగం స్వప్న, ఉప్పల స్వప్న, బల్ల వరలక్ష్మి, తదితరులున్నారు.

## పెద్దింటి కొండల్ రెడ్డి,తొట్ల ఉప్పలయ్య ల ఆశయ సాధనకు కృషి చేయాలి

**..నూతనకల్.. జనవరి 01 ప్రభాతవార్త.**

.కామ్రేడ్ పెద్దింటి కొండల్ రెడ్డి,తొట్ల ఉప్పలయ్య ల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సర్పంచ్ అంజపల్లి నరసమ్మ లక్ష్మయ్య అన్నారు.గురువారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో కొండల్ రెడ్డి ఉప్పలయ్య ల 12వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలను వేసి శ్రద్ధాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండల్ రెడ్డి,ఉప్పలయ్య లు చూపిన పోరాట పటిమను,చేసిన సేవలను ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ



కార్యక్రమంలో మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, నాయకులు బొజ్జ శ్రీను,సామ వెంకట్ రెడ్డి,అంజపల్లి లక్ష్మయ్య, సురేందర్ రెడ్డి,తొట్ల అచ్చయ్య, బత్తుల తిరుమలేశు,బొజ్జ విజయ్ కుమార్,పోయినపాక శ్రీను,బద్దం ఇంద్రసేనారెడ్డి,కూసు రామచంద్రు, ఎల్లావుల నరేష్,బాణాల విజయ రెడ్డి,తోట్ల హరీష్,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**.నూతనకల్.. జనవరి 01 ప్రభాతవార్త..**

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని ప్రజలు,ప్రజాప్రతినిధులు, సర్పంచులు,వార్డు సభ్యులు గురువారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేకులను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రత్యేకించి మండల పరిధిలోని తాళ్ళ సింగారం సర్పంచ్ జటంగి నాగలక్ష్మి ృ గణేష్ యాదవ్ తమ పార్టీ రంగులో కేకును తయారు చేయించి కట్ చేసి తమ గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని అందరూ అభివృద్ధి పదంలో ముందుకు వెళ్లేలా ఆ భగవంతుడు ఆయురారోగ్యాలను అష్టైశ్వర్యాలను ప్రసాదించాలని



మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు వారు తెలిపారు.ఈ వేడుకలలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, సర్పంచులు,వార్డు సభ్యులు, యువజన సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## మోడల్ స్కూల్లో స్కౌట్ గైడె సేఫ్టీ సెక్యూరిటీ మరియు యోగ క్లాసులు ప్రారంభం

**తిరుమలగిరి జనవరి 1 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మండలంలోని మోడల్ స్కూల్ అనంతారం లో కొత్త కోర్సులు స్కౌట్ అండ్ గైడ్ ,సేఫ్టీ అండ్ సెక్యూరిటీ , యోగ క్లాస్ లు ఈ విద్య సంవత్సరం ప్రారంభం చేయడం జరిగిందని ఆ కళాశాల ప్రిన్సిపాల్ సంజు కుమార్ తెలిపారు. పిల్లలకు విద్యతోపాటు కరాట యోగ సోషల్ యాక్టివిటీస్ అవసరమని ఆ కోర్సులను మన కళాశాలలో పిల్లలకు నేర్పించడం జరుగుతుందని ఆయన చెప్పారు విద్యతోపాటు వీటి కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. స్కౌట్ టీచర్ గా పిడి వీరమల్లు, గైడ్ టీచర్ ఫాగ్ క్రిమిష్టి టీచరుగా స్వాతి కరాటే మాస్టర్ సతీష్,యోగ టీచర్



గా ధనలక్ష్మి ృ ని ఎంపిక చేసి,ఛార్జ్ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు పిల్లలకు త్వరలోనే అన్ని విధాలుగా క్లాసులు ప్రారంభమవుతాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## సంబరాల వేల... బైక్ మాయం

**.తుంగతుర్తి . జనవరి 1. ప్రభాతవార్త.**

ఆసుపత్రిలో ఉన్న బైకును బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. బాధితులు తెలిపిన వివరా ప్రకారం మండల కేంద్రానికి చెందిన ఉస్మాన్ బైకును పార్కింగ్ చేసి ఇంటికి వెళ్ళాడు తాళం వేసి ఉన్నప్పటికీ గుర్తు తెలియని వ్యక్తులు బైకు ను అపహరించారని తెలిపారు.డిసెంబర్ 31 రాత్రి ఒక పక్క ప్రజలు సంబరాలు జరుగుతున్న వేల మరొక ప్రక్క ప్రభుత్వ దవాఖానాలో తాళం వేసి పార్కింగ్ చేసిన బైకు . గుర్తుతెలియని వ్యక్తులు మాయం చేసిన సంఘటన చోటు చేసుకుంది.బైక్ యజమాని ఉస్మాన్ తెలిపిన వివరాల ప్రకారం గత కొంతకాలంగాత్రి 24ణ్ణి 4636 నెంబర్ గల బైకు రాత్రి వేళలో తన ఇంటి సమీపంలో గల ప్రభుత్వ దవాఖాన బిల్డింగు లో పార్కింగ్ చేస్తున్నాడు. రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు లాక్ వేసిన బైకును అపహరణ జరిగినట్లు తెలిపారు. గురువారం ఉదయం సొంత పని నిమిత్తం దవాఖానకు వెళ్లి చూడగా బైక్ కనిపించకపోవడంతో కంగుతిన్నాడు. దీనితో పోలీస్ స్టేషన్కు వెళ్లి బైకు పోయినట్లు ఫిర్యాదు చేశారు. ఏది ఏమైనా ప్రభుత్వ దవఖానాలో పూర్తిస్థాయిలో నిఘా నేత్రాలు ఉండి కూడా, బైకు దొంగలించబడడం అనేది ఆశ్చర్యానికి గురిచేస్తుంది. జరిగిన సంఘటనపై ఎస్సై క్రాంతి కుమార్ పూర్తిస్థాయిలో విచారణ జరిపి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, కుటుంబ సభ్యులు, కోరుతున్నారు.

## ఏఐసీసీ సభ్యులు రెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి. సన్మానం

**తుంగతుర్తి. జనవరి 1.ప్రభాతవార్త**

నూతన సంవత్సరం సందర్భంగా ఏఐసీసీ సభ్యులు, దామన్న



వారసులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి తుంగతుర్తి లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కేక్ కట్ చేయించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఇటీవల సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన గుడిపాటి నర్సయ్య శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డగూడూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కడారి రమేష,గూడెపు నాగరాజు, మారిశెట్టి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మారోజు వీరన్న 64వ జయంతి

**తుంగతుర్తి . జనవరి1. ప్రభాతవార్త.**



వర్గ పోరాట సిద్ధాంతకర్త ,దళిత బహుజన రాజ్యాధికార దిక్సూచి ,తెలంగాణ మలిదశ ఉద్యమ స్థాపకుడు మారోజు వీరన్న అని విశ్వబ్రాహ్మణ హక్కుల సాధన సమితి చీఫ్ మారోజు సోమాచారి అన్నారు. గురువారం మండల పరిధిలోని కొత్తగూడెం లో మారోజు వీరన్న 64వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడుతూ సామాజిక తెలంగాణలో భాగమైన బీసీల రాజ్యాధికారానికి అందరూ బిగించాలని అన్నారు తెలంగాణ మలిదశ ఉద్యమ స్థాపకుడు సామాజిక తెలంగాణ ఆకాంక్షి ంచిన ఆ మహనీయుని విగ్రహాన్ని ట్యాంక్ బండు పైప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు మారోజు వీరన్న ఆలోచన అంబేడ్కర్ ఆశయాల ను కొనసాగించాలని ప్రజాసంఘాలు కుల సంఘాలు వారి హక్కుల కోసం బిగించాలని కోరారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ యం . రమేష్ ,మారోజు రమేష్ ,బాబు, ఉపేంద్ర,మారోజు సృజన, వెంకట్ యాదవ్ ,సత్యనారాయణ ,వెంకన్న ,మారోజు సుమా ,రాజన్న ,మట్టపల్లి లింగయ్య అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ

**నూతనకల్.. జనవరి 01 ప్రభాతవార్త..**

.. మండల పరిధిలోని బక్క హేమ్లా తండాలో గురువారం శ్రీ ఆంజనేయ సేవా సమితి సొసైటీ ఆధ్వర్యంలో సుమారు 100 దుప్పట్లకు పైగా వృద్ధులకు ఉచితంగా అందజేసినట్లు సర్పంచ్ గూగుల్ కృష్ణా నాయక్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బక్క హేమ్లతండ పరిధిలో ఉన్న ఆరు తండాలలో ఉచితంగా చలికాలంలో ఇబ్బంది పడుతున్న వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు వృద్ధులకు ఉచితంగా దుప్పట్లు అందజేసిన శ్రీ ఆంజనేయ సేవా సమితి సొసైటీ సభ్యులను సర్పంచ్ అభినందించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సురేందర్ నాయక్ జలంధర్ నాయక్ దామోదర్ నాయక్ వీరన్న నాగు కే వెంకన్న కె మోహన్ బాల్ సింగ్ శ్రీ ఆంజనేయ సేవా సమితి సొసైటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# సూర్యాపేట



# వార్త

## బిక్కు నాయక్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**.నూతనకల్.. జనవరి 01 ప్రభాత వార్త.**

.మండల పరిధిలోని బక్క హేమ్లా తండా కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోతు బిక్కు నాయక్ అనారోగ్యంతో గురువారం మృతి చెందారు.వారి పార్థివదేహానికి సర్పంచ్ గుగులోత్ కృష్ణ నాయక్ పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుగులోత్ బిక్కు నాయక్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సురేందర్ నాయక్, తుంగతుర్తి నియోజకవర్గం టి పి సి సి సోషల్ మీడియా కోఆర్డినేటర్ మూడ్ మోహన్ నాయక్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు.

**తిరుమలగిరి జనవరి 1 ప్రభాతవార్త**



తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలలో తోపాటు మండల కేంద్రంలో 2026 జనవరి ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు 2025 డిసెంబర్ 31కి ఆ రాత్రి 12 గంటల తర్వాత వీడ్కోలు చెబుతూ 12 గంటల ఒక నిమిషానికి కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేకులు కట్ చేస్తూ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరము అన్ని పాడి పంటలు మంచిగా పండి సుఖ సంతోషాలతో ఉండాలని గురువారం నాడు ప్రజలు చర్చి మసీదులు మరియు దేవాలయాల్లో వారి వారి ఇష్టదేములను ప్రార్థించుకుంటూ వేడుకలను నిర్వహించుకున్నారు కొంతమంది గ్రామ సర్పంచులు వారి వారి గ్రామపంచాయతీల ముందు వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## ఆదర్శ రెడ్డిసేవా సంఘం అధ్యక్షుడిగా గంగారెడ్డి..

**నూతనకల్.. జనవరి 01 ప్రభాతవార్త.**



. ఆదర్శ రెడ్డసేవా సంఘం నూతనకల్ కమిటీని గురువారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా చిదుముళ్ల గంగారెడ్డి,ప్రధాన కార్యదర్శిగా బద్దం లింగారెడ్డి, ఉపాధ్యక్షుడిగా యాస సునీల్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారిని సంఘ సభ్యులు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో తీగల మల్లారెడ్డి,కొమురెల్లి విటల్ రెడ్డి,మాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఇమ్మారెడ్డి లింగారెడ్డి,పన్నాల మల్లారెడ్డి,దామోదర్ రెడ్డి,కొల్లు జనార్దన్ రెడ్డి,బద్దం వెంకటరెడ్డి, సైరెడ్డి వీరారెడ్డి,యాస శ్రీనివాస్ రెడ్డి,ఉప్పల్ రెడ్డి,దేవిరెడ్డి వెంకట్ రెడ్డి తదితరులున్నారు.

## మున్సిపాలిటీలో 15,455 ఓటర్లుగా గుర్తింపు

**తిరుమలగిరి జనవరి 1 ప్రభాతవార్త**

తిరుమలగిరి మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం నాడు మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డుల ప్రాథమిక ఓటర్ జాబితాని రూపొందించడం జరిగింది. మొత్తం ఓటర్లు 15,455 గా గుర్తించడం జరిగింది.ఇందులో పురుషులు 7638 మరియు స్త్రీలు 7817 గా గుర్తించడం జరిగింది.ఇట్టి గుర్తించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ మునీర్ అలీ ఒక ప్రకటనలో తెలిపారు.

# క్రీడలు మానసిక, శారీరక దారుఢ్యానికి దోహదం



చిట్యాల రూరల్, జనవరి 01, ప్రభాతవార్త :క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామ పరిధిలో ఎంపీఎల్ పరిశ్రమ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చిట్యాల ప్రీమియర్ లీగ్ 5 క్రికెట్ టోర్నమెంట్‌ను ఎంపీఎల్ పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ అజయ్ కుమార్, జీఎం నర్సింగరావులతో కలిసి ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రీడాకారులను పరిచయం చేసుకుని వారితో కలిసి కొద్దిసేపు బ్యాటింగ్ చేసి ఉత్సాహపరిచారు. అనంతరం మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల, సాధన ఉంటే ఏదైనా సాధించవచ్చుని, క్రీడా పోటీల్లో గెలుపు, ఓటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తిని చాటాలని సూచించారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే నిరంతర సాధన అత్యంత అవసరమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి టోర్నమెంటులు ఎంతగానో దోహదపడుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నార్కట్‌పల్లి మండల అధ్యక్షుడు బత్తుల ఊషయ్య, వట్టిమర్తి, పెద్దకాపర్తి, చిన్నకాపర్తి సర్పంచులు మేడి శ్రీలత శ్రీనివాస్, కాటం వెంకటేశం, ఆవుల సుందర్ యాదవ్, మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, వట్టిమర్తి మాజీ ఉపసర్పంచ్ సాగర్ల నరేష్, మారగోని ఆంజనేయులు, పాటి మాధవరెడ్డి, వనమా వెంకటేశ్వర్లు, వలిగొండ సత్యనారాయణ, ఇతర నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పొలం వద్దే నూతన సంవత్సర సంబరాలు

**చిట్యాల రూరల్, జనవరి 01, ప్రభాతవార్త :**

చిట్యాల మండలంలోని ఏపూర్ గ్రామానికి చెందిన రైతు పిసాటి రాజేందర్‌రెడ్డి దంపతులు 2026 ఆంగ్ల నూతన సంవత్సరాన్ని వినూత్నంగా స్వాగతించారు. సాధారణంగా నూతన సంవత్సర వేడుకలంటే పబ్బులు, ఫామ్‌హౌస్‌లకు వెళ్లే సంస్కృతికి భిన్నంగా తమ వ్యవసాయ క్షేత్రం వద్దే, తమను నమ్ముకుని పని చేసే కూలీలతో కలిసి వేడుకలు జరుపుకోవడం అందరి దృష్టిని ఆకర్షించింది. పొలం వద్దే కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి నూతన సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కూలీలకు చికెన్ రైస్‌తో పాటు వివిధ రకాల వంటకాలతో విందు ఏర్పాటు చేసి తమ ఆప్యాయతను చాటుకున్నారు. ఎన్ని ఎకరాల భూమి ఉన్నా కూలీల సహకారం లేకుండా పంట పండదని, పంట చేతికొచ్చిన తర్వాత వచ్చే ఆదాయం తమ జీవనానికి ఆసరాగా మారుతుందని, అందుకే ప్రతి సంవత్సరం తమ కూలీలతో కలిసి ఇలాంటి సంబరాలు జరుపుకుంటూ, వారికి ఎలాంటి అవసరం వచ్చినా ముందుండి సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. రైతు, కూలీల మధ్య ఉన్న అనుబంధానికి ప్రతీకగా నిలిచిన ఈ వేడుకలు ప్రత్యేకతను చాటాయి. ఈకార్యక్రమంలో రైతు కూలీలు పాల్గొన్నారు.



# సురక్షిత నియమాలు పాటిస్తూ డ్రైవింగ్ చేయండి

**ఆర్టీసీ డిప్యూటీ రీజినల్ మేనేజర్ కేశరాజు భానుకిరణ్**

**జనవరి 1, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**



:సురక్షిత నియమాలు పాటిస్తూ డ్రైవింగ్ చేయాలని ఆర్టీసీ వరంగల్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) కేశరాజు భానుకిరణ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సడన్ సురక్ష జీవన్ రక్ష కార్యక్రమం జనవరి 1, 2026 నుండి 31 జనవరి, 2026 వరకు జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ఆర్టీసీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి ఐపీఎస్ ఆదేశాల ప్రకారం గురువారం వరంగల్ 2 డిపోలో భద్రత వారోత్సవాలు జరిగాయి. ఈ సమావేశానికి డిపో మేనేజర్ ఎం. రవిచందర్ అధ్యక్షత వహించగా డిప్యూటీ రీజినల్ మేనేజర్ కేశరాజు భానుకిరణ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భానుకిరణ్ మాట్లాడుతూ ప్రమాదాలు తగ్గించే దిశగా ఈ భద్రతా వారోత్సవాలు జనవరి 1 నుండి, జనవరి 31 వరకు జరుగుతున్నాయని దానిలో భాగంగా ప్రతి ఒక్క డ్రైవర్ రాబోయే కాలంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా సేఫ్టీగా సురక్షిత నియమాలు పాటిస్తూ డ్రైవింగ్ చేసి ప్రమాదాల రేషియోను పూర్తిగా తగ్గించి వరంగల్ 2 డిపోకు ప్రమాద రహిత డిపోగా పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా డ్రైవర్ల ఆరోగ్య రక్షణ కోసం సేఫ్టీ వార్డెన్ లను నియమించామని ఎప్పటికప్పుడు సేఫ్టీ వార్డెన్లు డ్రైవర్ యొక్క ఆరోగ్య పరిస్థితిలను, వారి జీవనశైలిని పరిశీలిస్తూ ఎటువంటి టెన్షన్ లేకుండా డ్రైవింగ్ చేసే విధంగా సేఫ్టీ వార్డెన్లు పనిచేస్తారని అన్నారు. డ్రైవర్లు విధులకు వచ్చేటప్పుడు ఎటువంటి టెన్షన్ లేకుండా డ్రైవింగ్ చేయాలని ఏమైనా సమస్యలు ఉంటే డ్రైవింగ్ లో ఆలోచించవద్దని, అవసరమైతే సేఫ్టీ వార్డెన్ ల సహాయం తీసుకోవాలని అన్నారు. అంతేకాక డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ఫోన్ మాట్లాడవద్దని, దానివల్ల అధికంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే ఆ డ్రైవర్ పై తగిన చర్యలు తీసుకుంటామని, కాబట్టి తమ యొక్క విధులు సక్రమంగా చేయాలని మరియు పాన్ గుట్కా మద్యం తదితర చెడు అలవాట్లు ఏమైనా ఉంటే వెంటనే మానివేయాలని, ఈ దురాలవాట్ల వలన ఆరోగ్యం చెడిపోవటమే కాకుండా ఆర్థిక నష్టం, ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని, తమ యొక్క కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని మంచి అలవాట్లతో మెలగాలని అన్నారు. రాబోయే మేడారం జాతరలో ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరగకుండా క్షేమంగా సురక్షితంగా వారి గమ్యస్థానాలు చేర్చాలని, ఆర్టీసీకి మంచి పేరు తీసుకుని రావాలని అన్నారు. ముఖ్యంగా ఈ డిపోలో 112 జేబీఎం బస్సులు (ఎలక్ట్రికల్ బస్సులు) ఉన్నాయని, జేబీఎం బస్సు డ్రైవర్లు నిరక్ష్యంగా డ్రైవింగ్ చేయవద్దని, ఏ చిన్న తప్పు జరిగినా ఆర్టీసీకి చెడ్డపేరు వస్తుందని, కాబట్టి జేబీఎం డ్రైవర్లు కూడా ఆర్టీసీ కి సంబంధించిన వారే కాబట్టి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా డ్రైవింగ్ చేస్తూ ఆర్టీసీకి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎం. రవిచందర్ తో పాటు అసిస్టెంట్ మేనేజర్ భవాని, ఎం.సి. ముత్తయ్య, జేబీఎం (ఎలక్ట్రికల్ బస్సుల) మేనేజర్ యువతేజ తోపాటు సెక్యూరిటీ హెడ్ గార్డ్ డి.ఎల్. రెడ్డి, సేఫ్టీ వార్డెన్ ఎస్. బాబురావు, ఎడిసిలు, కంట్రోలర్లు, ఆర్టీసీ డ్రైవర్లు, జేబీఎం డ్రైవర్లు, కండక్టర్లు, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీలో 15,455 ఓటర్లుగా గుర్తింపు

**తిరుమలగిరి జనవరి 1 ప్రభాతవార్త**

తిరుమలగిరి మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం నాడు మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డుల ప్రాథమిక ఓటర్ జాబితాని రూపొందించడం జరిగింది. మొత్తం ఓటర్లు 15,455 గా గుర్తించడం జరిగింది.ఇందులో పురుషులు 7638 మరియు స్త్రీలు 7817 గా గుర్తించడం జరిగింది.ఇట్టి గుర్తించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ మునీర్ అలీ ఒక ప్రకటనలో తెలిపారు.

# జనవరి 4న జూనియర్ బాలబాలికల బాల్ బ్యాడ్మింటన్ సెలక్షన్స్

**ప్రభాతవార్త సుబేదారి**



:జనవరి 4న అనగాఆదివారం రోజు ఉదయం 10 గంటలకు హనుమకొండ జేఎన్ఎస్ గ్రౌండ్స్ బాల్ బ్యాడ్మింటన్ గ్రౌండ్స్ యందు జూనియర్ బాలబాలికల సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సెక్రటరీ బేర వీరన్న ఓ ప్రకటనలో తెలియజేశారు ఈ సెలక్షన్స్ లో చక్కటి ప్రతిభ కనబరిచిన బాలబాలికలను జిల్లా జట్టు కు ఎంపిక చేసి నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ లో ఈనెల 10/01/ 2026 నుండి 12 /1/2026 వరకు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నారు కావున ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఇవి నాలుగు ఒకటి రెండు వేల ఇరవై ఆరు రోజున ఉదయం 9 గంటలకు ప్రధాన కార్యదర్శి బేరవీరన్న కు రిపోర్ట్ చేయవలసిందిగా తెలియజేశారు

# గట్ల నర్సింగాపూర్ గ్రామపంచాయతీలో నూతన సంవత్సర వేడుకలు

**భీమదేవరపల్లి: జనవరి 1 (ప్రభాత వార్త)**



గట్లనర్సింగాపూర్ గ్రామపంచాయితీ కార్యాలయంలో 2026 నూతన సంవత్సర వేడుకలు సర్పంచ్ బొల్లంపల్లి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సంధర్భంగా కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు ప్రజలకు తెలుపుతూ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో గ్రామ ఉప సర్పంచ్ బోడిగే శ్రీనివాస్, కార్యదర్శి గుడికంధుల మధు, వార్డు సభ్యులు దుర్శనపెల్లి మంగ, పెద్దబోయిన రమాదేవి, మేరుగు శోభ, సంగ ఐలయ్య, కాసనగొట్టు సాయిరాం, చిలుక ప్రమోద్, మాడ్గుల అమర్, అంగిడి రాజమ్మ, మంద పద్మ, బొల్లంపల్లి రాజయ్య, మొలుగు కవిత , గ్రామపెద్దలు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కేటీఆర్ కలిసిన గరిడేపల్లి బిఆర్ఎస్ నాయకులు

**గరిడేపల్లి, జనవరి 1, ప్రభాతవార్త :**

గరిడేపల్లి మండలం బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు కృష్ణ నాయక్ బచ్చలకూరి నాగ శేఖర్ గురువారం బి ఆర్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇద్దరు మాజీ మంత్రులకు వారు హైదరాబాదులో కలిసి పుష్పగుచ్ఛాలు అందించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో, జిల్లాలో కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం చెంది వచ్చే ఎన్నికల్లో అధికారం చేపడుతుందని ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో కేసీఆర్ పాలనలో రాష్ట్ర






ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించిన ఘనత పార్టీకే దక్కుతుందని, మరోసారి అధికారంలోకి వచ్చి కేసీఆర్ అందించే పరిపాలనలోనే ప్రజలకు మరింత మేలు జరిగే అవకాశం ఉంటుందని వారు తెలిపారు.

## మున్సిపల్ కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి (హెచ్ఎన్ఆర్ 04)మున్సిపల్ ఓటర్ జాబితా సిద్ధం మున్సిపల్ కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 1, ప్రభాతవార్త :**



రాష్ట్రవ్యాప్తంగా త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నిక ల్లో భాగంగా హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 28 వార్డుల ఓటరు జాబితా ముస యిదా సిద్ధంగా ఉన్నట్లు హుజూర్ నగర్ మున్సిపల్ కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఓట రు జాబితా మున్సిపల్ కార్యాల యం నోటీస్ బోర్డులో పెట్టడం జరిగిందని ప్రజా ప్రతినిధులు రాజకీయ పార్టీల నాయకులు ఓటర్ జాబితా ను క్షుణ్ణంగా పరిశీలించి ఈ నెల 4 వ తేదీ సాయంత్రం లోపు ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజే యాలి అన్నారు.

# సమాజ సేవలో భాగస్వామ్యులు కావాలి

**గరిడేపల్లి, జనవరి 1, ప్రభాతవార్త :**

మంచి సమాజం ఏర్పాటు కోసం ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే దిశగా సమాజ సేవలో భాగస్వాములు కావాలని గరిడేపల్లి సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య కోరారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలోని కల్మలచెరువు లో ఉన్న పెంతె కోస్ట్ ప్రార్థన మందిరంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. మంచి సమాజం ఏర్పడేందుకు దేవుడు ఆశీస్సులు ఉండే విధంగా ప్రార్థనలు చేయాలని, మందిరాల్లో ప్రార్థనలే కాకుండా సమాజానికి సేవలు చేసి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆమె కోరారు. సమాజానికి మీ వంతు కృషి చేస్తూ ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆమె ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో పాస్టర్ డేవిడ్ దేబోరా, పిట్ట మట్టయ్య, వెంకటయ్య,



వీరబాబు, సైదులు, వినోద్, ప్రవీణ్, సతీష్, వినయ్, నాగార్జున, బొజ్జ పవన్, సంఘ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 3 న శోభాయాత్ర సమీక్షా సమావేశం

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 1, ప్రభాత వార్త :**



ఈనెల 3 న శనివారం ఉదయం 10:30 లకు శ్రీ వేణుగోపాల సీతారామచం ద్ర స్వామి ఆలయంలో ఈ నెల 8న గురువారం నిర్వ హించబోయే ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా స్వామివారి శోభాయాత్ర సమీక్షా సమావేశం నిర్వ హిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమి టీ సభ్యులు, గ్రామ పెద్దలు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, భక్తులు పాల్గొనాలని కోరారు.

# వాహనాల తనిఖీలలో సరైన పత్రాలు లేని 30 వాహనాలు సీజ్

**హుజూర్ నగర్ క్రైమ్ ,జనవరి 1, ప్రభాతవార్త:**

కొత్త సంవత్సర వేడుకల్లో అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు.జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల తో ఎస్ ఐ మోహన్ బాబు హుజూర్ నగర్ పట్టణ పరిధిలో డిసెంబర్ 31న అర్ధరాత్రి వరకు విస్తృత వాహనాల తనిఖీ లు చేపట్టారు. ఈ తనికీలలో 30 బైక్ లు సీజ్ చేసినట్లు తెలిపారు . న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన వారి కి బ్రీత్ అనలైజర్ తో టెస్టింగ్ నిర్వహించి 8 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. ఇందిరా చౌక్ , పొట్టి శ్రీరాములు సెంటర్ తో పాటు పలు ఏరియాలో



రాత్రంతా ఈ తనిఖీలు నిర్వహించి ట్రీపుల్ రైడింగ్, నెంబర్ ప్లేట్ లేని బైక్ లు , వాహనాల పత్రాలు లేని బైక్ లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్ ఐ తెలిపారు . ఈ తనికీలల్లో సిబ్బంది పాల్గొన్నారు.

# నిబంధనలు అతిక్రమించిన వాహనాలు సీజ్.

**నేరేడుచర్ల, జనవరి 18 ప్రభాతవార్త**

నూతన సంవత్సరానికి స్వాగతం పలికే క్రమంలో ఎటువంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా బుధవారం రాత్రి నిర్వహించిన వాహనాల తనిఖీలో నిబందనలను ఉల్లంఘించిన వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్సై రవిందర్ గురువారం విలేకర్ల సమావేశంలో తెలిపారు. మొత్తం 15 ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడంతో పాటు 5 గురిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు రిజిస్టర్ చేసినట్లు తెలిపారు. సీజ్ చేసిన వాహనాల పత్రాలను పరిశీలించి కొన్ని వాహనాలను రిలీజ్ చేసినట్లు వెల్లడించారు. ఈ నెల 30 వరకు రోడ్డు భద్రత వారోత్సవాలు ఉన్నందున అందరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరారు.

# అనాధలతో నూతన సంవత్సర వేడుకలు

**గరిడేపల్లి, జనవరి 1, ప్రభాతవార్త :**

గరిడేపల్లి మండలం కల్మలచెరువు గ్రామంలోని ప్రైవేట్ విద్యాసంస్థలైన నాలెడ్జి పాఠశాల కు చెందిన విద్యార్థులు నూతన సంవత్సర వేడుకలను అనాథ వృద్ధులు, విద్యార్థులతో గురువారం జరుపుకున్నారు. నాలెడ్జ్ పాఠశాల కు చెందిన విద్యార్థులు కోదాడ సమీపంలోని ముకుందాపురం గ్రామంలో ఉన్న ఇందిరా అనాథ వృద్ధాశ్రమానికి, కోదాడ పట్టణంలోని శనిగల రాధాకృష్ణ స్వచ్ఛంద సేవా సంస్థ అనాథ విద్యార్థుల ఆశ్రమానికి వెళ్లి వాళ్లతో కలిసి నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు అందించిన ఆర్థిక సహాయంతో వారందరికీ భోజనం, పండ్లు పంపిణీ చేశారు. నూతన సంవత్సరం



సందర్భంగా విద్యార్థులచే ఆదర్శవంతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన నాలెడ్జి పాఠశాల యాజమాన్యాన్ని గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో నాలెడ్జ్ పాఠశాల ఉపాధ్యాయులు శైలజ ప్రతాప్, నారాయణమ్మ, స్వాతి, కళ్యాణి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వంట మనిషి మంగమ్మను సన్మానించిన ఎంఈవో

**నేరేడుచర్ల, జనవరి 1 ప్రభాతవార్త**




నేరేడుచర్ల పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వహకురాలు చందమల్ల మంగమ్మను గురువారం ఎంఈవో పుట్లూరి సత్యనారాయణ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 28న జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన నిర్వహకులకు నిర్వహించిన వంటల పోటీల్లో మంగమ్మ తన ప్రతిభను చూపి ద్వితియ బహుమతి సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మేడారం జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుటు పరుశురాములు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి ఆశయాలు సాధించాలి

**గరిడేపల్లి, జనవరి 1, ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన గరిడేపల్లి గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు నూకల రంగారెడ్డి మృతి పార్టీకి తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు గన్న చంద్రశేఖర్ అన్నారు. గరిడేపల్లి లోని ఎం.బి.ఆర్ ఫంక్షన్ హాల్ లో గురువారం జరిగిన సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. 25 సంవత్సరాలుగా గరిడేపల్లి సిపిఐ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శిగా పనిచేసిన రంగారెడ్డి ఈ ప్రాంత కమ్యూనిస్టు ఉద్యమానికి ఎనలేని సేవ అందించారు అని తెలిపారు. తెలంగాణ ఉద్యమం సమయంలో రాష్ట్రం కోసం జరిగిన పోరాటంలో ఆయన భాగస్వామ్యం మరువలేనిది అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం పోరాటాలను ముందుండి నడిపించే వాళ్ళని, ఈ ప్రాంత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కోసం అలుపెరగని పోరాటం చేశారని తెలిపారు. ప్రజా సమస్యల పట్ల స్పందించి ప్రజలను చైతన్యవంతం చేయడం కోసం ప్రజానాట్యమండలిలో అనేక సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారని ఆయన గుర్తు చేశారు. మొదట ఆయన చిత్రపటానికి సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్



సభ్యులు ఎల్లావుల రాములు తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నంద్యాల రామ్ రెడ్డి, ప్రజా కళాకారుడు బాదే నరసయ్య, సిపిఐ గాడేపల్లి గ్రామ కార్యదర్శి ఎడ్ల అంజన్ రెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు త్రిపురం సుధాకర్ రెడ్డి, ఎడవెల్లి ఆదినారాయణ రెడ్డి, కంబాల వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మాజంలో అన్ని వర్గాల వారికి సహకారాలు అందించాలి

**ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్**

**మిర్యాలగూడ,జనవరి 1 ప్రభాతవార్త**



రెడ్డి సంక్షేమ సంఘం సమాజంలో అన్ని వర్గాల వారికి సహాయ సహకారాలు అందించి ఆదుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని రెడ్డి సంక్షేమ సంఘం భవనంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. మిర్యాలగూడ పట్టణంలో రెడ్డి సంక్షేమ సంఘం భవన నిర్మాణం చేయడం అభినందనీయమని, తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మిర్యాలగూడలో భవన నిర్మాణం చేయడం అభినందనీయమన్నారు. ఈ భవనంలో అన్ని వర్గాల వారికి స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాములు చేపట్టాలని సూచించారు. రైతులకు ఆధునిక వ్యవసాయం పైన శిక్షణ ఇవ్వాలని, మహిళలకు స్వయం ఉపాధి పైన శిక్షణ ఇచ్చి చేయూత ఇవ్వాలని సూచించారు. సంక్షేమ సంఘం భవనం పూర్తి చేసేందుకు ధనవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు నామిరెడ్డి యాదగిరిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు శాగా జలంధర్ రెడ్డి శేఖర్ రెడ్డి,రుణాల్ రెడ్డి ముదిరెడ్డి నర్సిరెడ్డి లింగారెడ్డి, సంక్షేమ సంఘం అధ్యక్షులు అనుముల మధుసూదన్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు కంచర్ల అనంతరెడ్డి, నాయకులు పాప చెన్నారెడ్డి, మన్నెం బుచ్చిరెడ్డి, నామిరెడ్డి నరేందర్ రెడ్డి, నరసింహారెడ్డి, విజయేందర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకట్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి తదితరులున్నారు.

# గవర్నర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన దుశర్ల



**మోతె,జనవరి 1, ప్రభాతవార్త..**

.తెలంగాణ గవర్నర్ విష్ణు దేవ్ వర్మకు గురువారం హైదరాబాద్ లోని లోక్ భవన్ లో మోతె మండలం లోని రాఘవ పురం గ్రామానికి చెందిన జల సాధన సమితి జాతీయ అధ్యక్షులు దుశర్ల సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతన సంవత్సరం రాష్ట్ర ప్రజలకు శాంతి, సమృద్ధి, అభివృద్ధి తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. ప్రజాహిత కార్యక్రమాలకు గవర్నర్ అందిస్తున్న మార్గనిర్దేశం రాష్ట్ర పురోగతికి దోహదపడుతుందని తెలిపారు.

# జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరుపున నూతన సంవత్సర శుభాకాంక్షలు

**ప్రజల సేవ లో ఎల్లప్పుడూ జిల్లా పోలీస్ శాఖ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**నల్గొండ .ప్రభాతవార్త .ప్రతినిధి జనవరి 01,**



జిల్లా ప్రజలందరికీ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ సంవత్సరం జిల్లా ప్రజలు శాంతి, భద్రత, ఆరోగ్యం, సుఖసంతోషాలతో ఉండాలని జిల్లా పోలీస్ శాఖ తరుపున ఆకాంక్షి స్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.గత సంవత్సరం జిల్లా ప్రజల సహకారంతో శాంతి భద్రతలను సమర్థవంతంగా నిర్వహించగలిగామని, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, మహిళలు మరియు పిల్లల భద్రత, సైబర్ నేరాల నివారణ, మత్తు పదార్థాల నియంత్రణ వంటి అంశాల్లో ప్రజల సహకారం ప్రశంసనీయమని ఎస్పీ పేర్కొన్నారు.2026 సంవత్సరంలో ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే పోలీస్ శాఖ ప్రధాన ధ్యేయంగా పనిచేస్తుందని తెలిపారు. నేరాల నివారణకు ముందస్తు చర్యలు, శాంతిభద్రతల పరిరక్షణకు విస్తృత బందోబస్తు, మహిళలు, వృద్ధులు, చిన్నారులు నిర్భయంగా జీవించే వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణలు అమలు చేయనున్నట్లు వెల్లడించారు.అలాగే, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలపై కఠిన చర్యలు, మత్తు పదార్థాల నియంత్రణకు ప్రత్యేక దాడులు, సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ, చట్టాన్ని గౌరవించి పోలీస్ శాఖకు సహకరించాలని, మత్తు పదార్థాలు మరియు అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ నల్లగొండ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా రూపొందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రజలు–పోలీసుల సమన్వయంతోనే శాంతియుత, సురక్షి త సమాజాన్ని నిర్మించగలమని విశ్వాసం వ్యక్తం చేస్తూ, జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజల సేవలో ఉంటుందని జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు.

# ఈరసరపు యాదగిరి గౌడ్ సేవలు ఎనలేనివి

**గుండాల, జనవరి 1 ప్రభాతవార్త:**



గుండాల మండల కేంద్రంలోని వాసవి గార్డెన్‌లో ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సోదరుడు బీర్ల శంకర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా బీర్ల శంకర్ మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి ఈరసరపు యాదగిరి గౌడ్ చేసిన సేవలు ఎనలేనివని ప్రశంసించారు. బీర్ల ఐలయ్యకు ఇద్దరు సోదరులు మాత్రమే కాకుండా, మూడవ సోదరుడిగా యాదగిరి గౌడ్ ఉన్నారర టూ ఆయనతో ఉన్న అనుబంధాన్ని వివరించారు. గుండాల మండల ముద్దుబిడ్డగా గుర్తింపు పొందిన యాదగిరి గౌడ్, గత 25 సంవత్సరాలుగా బీర్ల ఫౌండేషన్ ద్వారా ప్రజలకు అనేక సేవలు అందించారని తెలిపారు.పార్టీ కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు యాదగిరి గౌడ్ అని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గుండాల, మోటకొండూర్, ఆలేరు మండలాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు యాదగిరి గౌడ్‌ను గజమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ధ్యాప కృష్ణారెడ్డి, హజ్ కమిటీ నాయకులు ఎండి షరుఫుద్దీన్, సిరాజుద్దీన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలూరు రాంరెడ్డి, గుండాల గ్రామ సర్పంచ్ దేవన బోయిన ఐలయ్య, ఉపసర్పంచ్ ఆవుల ప్రసాద్, రామారం సర్పంచ్ మచ్చ నాగిరెడ్డి, మర్పడిగా సర్పంచ్ గూడెపు కుమార్, గంగాపురం సర్పంచ్ ఖాళీ మంజుల ఆంజనేయులు, నూనెగూడెం సర్పంచ్ మద్దెపురం కొండమ్మ పరశురాములు, బండ కొత్తపల్లి సర్పంచ్ గద్వాల ఉపేందర్, వస్తా కొండూరు సర్పంచ్ లింగాల అనిల్ కుమార్, కోమ్మాయిపల్లి సర్పంచ్ తాండ్ర నారాయణస్వామి, మండల పార్టీ నాయకులు వెల్లంకి సోమిరెడ్డి, సింగారం ఉప్పలయ్య, పొడిశెట్టి వెంకన్న, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు..

# నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

**చౌటుప్పల్ జనవరి 1 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మండలంలోని రెండు మల్కాపురం శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయం ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ను గురువారం దేవాలయం కార్యనిర్వాహణ అధికారి సల్వాది మోహన్ బాబు, చైర్మన్ చిలుకూరి మల్లారెడ్డి లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో చౌటుప్పల్ పట్టణంలోని ట్రినిటీ స్కూల్ కె వి బి కృష్ణారావు, పాఠశాల ప్రిన్సిపాల్, డైరెక్టర్ ఉజ్జిని మంజుల, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా దేవస్థానమునకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

# వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ అధ్యక్షుడుగా మోహనా చారి ప్రమాణ స్వీకారం

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 1:**



హాలియా మున్సిపాలిటీలోని శ్రీ శ్రీ గోవింద మాంబ దేవి సమేత శ్రీ శివ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ అధ్యక్షులుగా చిన్నోజు మోహన చారి గురువారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలియా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కార్పెంటర్ యూనియన్ అధ్యక్షులు కాతోజు ఎల్లయ్య చారి, గోల్డ్ షాప్ అధ్యక్షులు కటకం మురళి చారి, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపిన ఐలయ్య యాదవ్

**మస్తాన్ నారాయణపురం, జనవరి 1 ప్రభాతవార్త,**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కల ఐలయ్య యాదవ్ నూతన సంవత్సరం సందర్భంగా గురువారం రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర మహిళా అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణితో కలిసి పూలబోకే ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రానున్న స్థానిక ఎన్నికల్లో మరోసారి కాంగ్రెస్ ప్రభంజనం మోగించాలని, జడ్పిటిసి, ఎంపిటిసి లను కైవసం చేసుకోవాలని సీఎం వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు నెట్టు శ్రీకాంత్, కరంతో తు గోపి ఉన్నారు.